సాక్షి

మంగళవారం 29-8-2017

24|7 కృష్ణా జిల్లా



క్రీ

కళ్లు చెదిరే కిక్‌లు... అద్భుత బ్లాక్‌లు... గాలిలోనే క్రీడాకారుల డైవ్‌లు... వారిని ఉత్సాహపరుస్తూ సహచరుల కేకలతో విజయవాడ డీఆర్‌ఆర్ ఇండోర్ స్టేడియం మార్మోగింది. సౌత్‌జోన్ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ సోమవారం ప్రారంభమైంది.

-20లో

అందాల పూజ



ప్రముఖ హీరోయిన్ పూజాహెగ్డే సోమవారం విజయవాడలో సందడి చేశారు. ఓ ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆమె ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా పూజా హెగ్డెను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున వచ్చారు. ఆమె అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు. ఫొటోలు, సెల్ఫీలు దిగి ఉత్సాహపరిచారు.

పొగద్దులే!

జిల్లాలోని 80 శాతం స్కూళ్లలో కట్టెల పొయ్యి పైనే వంట

● పెడనలోని భట్లా జ్ఞానకోటయ్య హైస్కూల్లో కట్టెలపొయ్యిపైనే వంట



- కృష్ణాను పొగరహిత జిల్లాగా ప్రకటించిన ప్రభుత్వం
- అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌపై చేయాలని ఆదేశం
- అయినా అమలుకు నోచుకోని వైనం

కృష్ణాను పొగరహిత జిల్లాగా పాలకులు ప్రకటించారు. అందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని గొప్పగా చెప్పారు. అయితే, ప్రభుత్వ పాఠశాలల్లోని గదులే పొగచూరిపోతున్నాయి. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు గ్యాస్ ధర భారం కావడం... సకాలంలో సిలిండర్లు అందకపోవడంతో 80 శాతం పాఠశాలల్లో స్టౌలు అటకెక్కాయి. కట్టెల పొయ్యిలపైనే వంట చేస్తున్నారు. ఫలితంగా 'పొగరహిత జిల్లా' ప్రకటనలకే పరిమితమైంది.

- 2లో

4,442 జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు

3,157 మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్న పాఠశాలలు

80 శాతం కట్టెల పొయ్యిలపై వంట చేస్తున్న స్కూళ్లు



తెలుగు.. వెలుగేదీ!

దేశభాషలందు తెలుగు లెస్స... అని శ్రీకృష్ణదేవరాయలు కొనియాడిన మన అమ్మభాష... నేడు నిర్లక్ష్యానికి గురవుతోంది. మమ్మీ... డాడీలతో అమ్మ ఒడి నుంచి మాతృభాషపై మొదలైన వివక్ష... పాఠశాలల్లో పతాకస్థాయి చేరుతోంది. ఈ క్రమంలో మాతృభాష పరిరక్షణకు కృషిచేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే తెలుగు మృతభాషగా మారే ప్రమాదం ఉంది.

(నేడు మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం)

9లో

అమరావతిలో 'జీఐ' సబ్ స్టేషన్లు



16లో

అమరావతిలో విద్యుత్ మౌలిక వసతుల కల్పన దిశగా ట్రాన్స్‌కో కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగా తొలుత విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మించనుంది. ఆధునిక పరిజ్ఞానంతో కూడిన 16 గ్యాస్ ఇన్సులేటెడ్(జీఐ) సబ్‌స్టేషన్లు నిర్మించనుంది. రూ.3,600 కోట్లతో దశలవారీగా ఈ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. తొలుత లింగాయపాలెంలో జీఐ సబ్ స్టేషన్ నిర్మిస్తారు.

ఉత్సవాల ఊసేదీ?

ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభానికి మరో 23 రోజులు మాత్రమే గడువు ఉంది. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ వేడుకలకు సంబంధించిన పనులపై ఇప్పటి వరకు అధికారులు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కనీసం సమన్వయ శాఖలతో సమావేశం కూడా నిర్వహించలేదు. దీంతో ఈ ఏడాది కూడా హడావుడి పనుల వల్ల ఉత్సవాల సమయంలో భక్తులకు ఇక్కట్లు తప్పవనే విమర్శలు వినిపిస్తున్నాయి.



2లో

పద్మావతిఘాట్‌లో వాకింగ్ ట్రాక్

విజయవాడ సెంట్రల్ : రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా పద్మావతి ఘాట్ వద్ద వాకర్స్‌కు అందుబాటులో ఉండేలా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కమిషనర్ జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అమరావతి వాకర్స్ అండ్ రన్నర్స్ అసోసియేషన్, ఆవారా అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన సోమవారం కనకదుర్గమ్మ వారధి దిగువన వాకింగ్ చేస్తూ వ్యర్థాల ఏరివేత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆవారా అసోసియేషన్ అధ్యక్షుడు కె.అజయ్ మాట్లాడుతూ 600 మంది సభ్యులతో ఆరేళ్లుగా కనకదుర్గమ్మ వారధి నుంచి రైల్వే ట్రాక్ వరకు వాకింగ్ చేస్తున్నట్లు తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో ప్లాస్టిక్ ఫ్రీ ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. వాకర్లు చేతి సంచిని పట్టుకుని దారిలో కనిపించిన ప్లాస్టిక్ సీసాలు, కవర్లు, వ్యర్థాలను ఏరివేస్తున్నట్లు వివరించారు. అసోసియేషన్ సభ్యులను కమిషనర్ అభినందించారు. ఇద్దరు సభ్యులకు ఆలివ్ ఆయిల్ బాటిల్స్‌ను బహూకరించారు. కాలువ గట్ల సుందరీకరణలో కూడా భాగస్వాములు కావాలని కోరారు. పద్మావతి ఘాట్ ప్రాంతంలో వాకింగ్‌ట్రాక్‌ను అభివృద్ధి చేయడంతోపాటు పర్యావరణ పరిరక్షణలో వాకర్స్‌ను భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు. హార్టీ కల్చరల్ అధికారులు ప్రదీప్‌కుమార్, పుండరీకాక్షుడు పాల్గొన్నారు.

రైల్వే ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్ : సికింద్రాబాద్‌లో మంగళవారం నుంచి జరిగే దక్షిణ మధ్య రైల్వే అంతర్ డివిజనల్ ఫుట్‌బాల్ టోర్నీలో పాల్గొనే విజయవాడ డివిజన్ జట్టును స్పోర్ట్స్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ ఎన్.అర్జునరావు సోమవారం విడుదల చేశారు. జట్టు కోచ్‌గా వి.కన్నన్ వ్యవహరిస్తారు. జట్టు సభ్యులు సోమవారం సికింద్రాబాద్ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులకు డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్ఆర్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు.

జట్టు వివరాలు : నిరోషన్‌మణి (కెప్టెన్), జి.ఎడ్విన్, డబ్ల్యూ.చంద్రశేఖర్, ఎ.వంశీకృష్ణ, ఆర్ఆర్ మొహరాన్, ఎస్.వీరబాబీ, జె.నాగార్జున, పి.కృష్ణ, ఎస్కే జావెద్, పి.సంపత్‌కుమార్, సి.హరికృష్ణ, ఎ.రాజా, జె.శ్రీనివాస్, జీఎస్ రెడ్డి, డి.అనిల్‌కుమార్, టి.రాబర్ట్ కెనడీ, వి.సతీష్ కుమార్.

ఉత్సవాల ఊసేదీ?

- దసరా ఉత్సవ ఏర్పాట్లకు కసరత్తు శూన్యం
- సమీపిస్తున్న గడువు
- హడావుడి పనులతో భక్తులకు తప్పని ఇక్కట్లు

సాక్షి, విజయవాడ : ఇంద్రకీలాద్రిపై ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఈ ఏడాది కూడా కష్టాలు తప్పేలా లేవు. ఏర్పాట్ల విషయంలో దుర్గగుడి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటమే ఇందుకు కారణం. వచ్చే నెల 21వ తేదీ నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకు ఉత్సవ ఏర్పాట్లపై అధికారులు ఏ విధమైన సమావేశాలు నిర్వహించలేదు. కనీసం దసరా పనులకు టెండర్లు పిలిచి, పనులు ఖరారు చేయడం లేదు. మరోవైపు దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. దసరా ఉత్సవాల సమయానికి పూర్తయ్యే అవకాశాలు కనిపించడంలేదు.



లిఫ్ట్‌లో వెళ్లేందుకు లైనులో బారులుతీరిన భక్తులు

నత్తనడకన నాలుగు లిఫ్ట్‌ల నిర్మాణం...

ప్రస్తుతం మల్లికార్జున మహామండపం నుంచి కొండపైకి చేరుకునేందుకు మెట్ల మార్గంతోపాటు రెండు లిఫ్ట్‌లు మాత్రమే ఉన్నాయి. ఈ రెండు లిఫ్ట్‌లు భక్తులకు సరిపోవడంలేదు. దీంతో లిఫ్ట్‌ల వద్ద భారీగా భక్తులు లైనులో పడిగాపులు పడుతున్నారు. ఒక్కోసారి తోపులాటలు కూడా జరుగుతున్నాయి. దీంతో సుమారు రూ.2.5 కోట్లతో నాలుగు లిఫ్ట్‌లను మహామండపంలో నిర్మిస్తున్నారు. ఒక్కో లిఫ్ట్‌లో ఒకేసారి 25 మంది వెళ్లే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే, లిఫ్ట్‌ల ఏర్పాటు పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. వర్షాలు కురుస్తుండటంతో నిర్మాణ పనులు ఆలస్యమవుతున్నాయి. దసరా ఉత్సవాలకు ఈ లిఫ్ట్‌లు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదని భావిస్తున్నారు. దీంతో భక్తులు తప్పనిసరిగా ఏడు అంతస్తులు మెట్ల మార్గంలోనే వెళ్లాలి. లేదా ఘాట్‌రోడ్డులో క్యూ లైనులో వెళ్లాల్సి ఉంటుంది.

రోడ్లపై విశ్రాంతి తప్పదా...!

సీవీ రెడ్డి చారిటీస్ స్థలంలో భక్తుల కోసం దేవస్థానం రూ.3 కోట్లతో చేపట్టిన డార్మెటరీల నిర్మాణానికి రాజకీయ గ్రహణం పట్టింది. ముందుగా నిర్ణయించిన ప్లాన్‌ను పక్కన పెట్టి ఇప్పుడు అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ కట్టాలని పాలకమండలి పట్టుబడుతోంది. దీంతో పనులు అంతంతమాత్రంగా సాగుతున్నాయి. నాలుగు షెడ్లతో నిర్మిస్తున్న డార్మెటరీ దసరా ఉత్సవాలకు పూర్తవుతుందని ఇంజినీర్లు సైతం స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. ఒకవేళ డార్మెటరీలు పూర్తయినా ఇతర దేవాలయాల నుంచి వచ్చే సిబ్బందికి కేటాయించాలని దేవస్థానం అధికారులు భావిస్తున్నారు. దీంతో ఈ ఏడాది అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు రోడ్లపైనే విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది.

అర్జున వీధిలో నడవగలరా...

అర్జున వీధి 350 మీటర్లు మేర నిర్మించాల్సి ఉంది. దసరా ఉత్సవాల సమయానికి కేవలం 100 మీటర్లు గ్రానైట్ ఫ్లోరింగ్ వేయించాలని, అక్కడి వరకు పర్గోలా నిర్మించాలని ఇంజినీర్లు నిర్ణయించారు. మిగిలిన రోడ్లు దసరా తర్వాత నిర్మిస్తారు. ప్రస్తుతం పర్గోల పనులు నిలిచిపోయాయి. దీంతో అరకొర పనులతో వదిలేసిన అర్జున వీధిలో భక్తులు నడవడం కష్టంగా మారుతుందని అధికారులే చెబుతున్నారు. ఘాట్‌రోడ్డును మాస్టర్ ప్లాన్‌లో చూపించిన విధంగా దసరాలోపు అభివృద్ధి చేయడం సాధ్యం కాదు. కేవలం భక్తులు నడిచేందుకు క్యూలైన్ల ఏర్పాటుకు అనువుగా మాత్రమే తీర్చిదిద్దే అవకాశం ఉంది. ఘాట్‌రోడ్డులో గ్రీనరీ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ప్రస్తుతం పక్కన పెడుతున్నారు. ఇక కొండపైకి చేరే భక్తులకు నిలువ నీడ ఉండటం లేదు. ఎండ, వానలకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఉత్సవాల సమయంలో అయినా తగిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.

మల్లేశ్వరాలయం నిర్మాణం పూర్తి కాదు

దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు శ్రీ మల్లేశ్వరస్వామి దర్శనం చేసుకుంటారు. ప్రస్తుతం మల్లేశ్వరస్వామి దేవాలయం నూతనంగా నిర్మిస్తున్నారు. వాస్తవంగా దసరా నాటికే గ్రానైట్‌తో దేవాలయం నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. అయితే, దసరాకు ఈ దేవాలయ నిర్మాణం పూర్తయ్యే అవకాశాలు కనిపించడంలేదు. దీంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ప్రదేశంలోనే మల్లేశ్వరస్వామి భక్తులు దర్శించుకోవాల్సి ఉంటుంది. కనీసం ఉప్పటికైనా అధికారులు స్పందించి ఉత్సవాల నిర్వహణపై కసరత్తు ముమ్మరం చేసి భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.

పొగడ్తలే !

సాక్షి, మచిలీపట్నం : జిల్లాలోని 80 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం ఏజెన్సీ నిర్వాహకులు కట్టెల పొయ్యిల పైనే వంట చేస్తున్నారు. గ్యాస్ ధరలు పెరగడం... సకాలంలో సిలిండర్లు దొరక్కపోవడం... గ్యాస్ కన్నా కట్టెలు తక్కువ ధరకు లభించడమే ఇందుకు కారణమని నిర్వాహకులు చెబుతున్నారు. దీనివల్ల పొగరహిత జిల్లా లక్ష్యం అమలులో అపహస్యం పాలవుతోంది. జిల్లాలో 4,442 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 6 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో ఒక పాఠశాల మూతపడింది. అన్ ఎయిడెడ్ పాఠశాలలను మినహాయించగా, 3,157 పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. దాదాపు 300 వంట ఏజెన్సీలు ఉన్నాయి. ప్రతి రోజూ 5 లక్షల మంది విద్యార్థులు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. ఈ ఏజెన్సీల్లో సుమారు 10 వేల మందికి పైగా మహిళలు పనిచేస్తున్నారు.

పొగ రహితమని ప్రకటించినా...

కృష్ణాను పొగరహిత జిల్లాగా ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌ పైనే చేయాలని ఆదేశించింది. ఈ మేరకు పాఠశాల నిధులు నుంచి గ్యాస్ కనెక్షన్లు పొందాలని సూచించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కొన్ని పాఠశాలల్లో గ్యాస్ కనెక్షన్లు పొందారు. మరికొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులే కొనుగోలు చేశారు. ఇలా జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజనం అమలవుతున్న 3,157 పాఠశాలల్లో ఒక్కో కనెక్షన్‌కు రూ.2,237 చెల్లించి కొనుగోలు చేశారు. అయితే, గ్యాస్ కొనలేక, సకాలంలో అదుబాటులో లేక ఎక్కువ పాఠశాలల్లో స్టౌలు అటకెక్కాయి. దాదాపు 80 శాతం పాఠశాలల్లో కట్టెల పొయ్యిపైనే వంట చేస్తున్నారు.



బంటుమిల్లిలోని ఓ పాఠశాలలో కట్టెల పొయ్యిపైనే వంట

గుడ్డు పేరుతో కోత...

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో అన్నం కోసం బియ్యాన్ని ప్రభుత్వం అందిస్తోంది. అయితే, కూర, చారు, స్వీట్లు తయారు చేయడానికి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కుకింగ్ చార్జీలుగా విద్యార్థికి రూ.6.48, ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.8.53 చొప్పున చెల్లిస్తోంది. గతంలో కుకింగ్ చార్జీలతో భోజన పథకానికి కావాల్సిన కూరగాయలు, నూనె, పప్పుదినుసులు, గుడ్లు, స్వీట్లు మార్కెట్లో కొనుగోలు చేసేవారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి ప్రభుత్వమే గుడ్లు పంపిణీ చేస్తోంది. సోమ, బుధ, శుక్రవారాల్లో గుడ్డు ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి గుడ్డుకు రూ.2.35 చొప్పున కుకింగ్ చార్జీల నుంచి మినహాయించాలి. అయితే, గుడ్డుతోపాటు భోజనం పెట్టిన రోజు కాకుండా సోమవారం నుంచి శనివారం వరకు కుకింగ్ చార్జీల నుంచి గుడ్డు డబ్బులను కట్ చేస్తున్నారు. దీంతో తమకు గిట్టుబాటు కావడం లేదని కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో 500 నుంచి 1,000 మంది విద్యార్థులున్న పాఠశాలల్లో వంట చేసేందుకు వారానికి 6 నుంచి 7 సిలిండర్లు అవసరమని, కొనుగోలు చేయలేకపోతున్నామని నిర్వాహకులు చెబుతున్నారు. అందువల్లే కట్టెల పొయ్యిపైనే వంట చేస్తున్నామంటున్నారు.

గిట్టుబాటు కావడంలేదని ఆవేదన...

ప్రభుత్వ నిబంధనల ప్రకారం... 25 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు, 100 మంది కన్నా ఎక్కువ ఉంటే ముగ్గురు, 200 మందికి పైగా ఉంటే నలుగురు వంట నిర్వాహకులు ఉండాలి. ఈ లెక్క ప్రకారం 25 మంది ఉన్న పాథమిక పాఠశాలలో మధ్యాహ్నం వంటలకు పప్పు, ఉప్పు, నూనె, కాయగూరల కోసం ప్రభుత్వం రోజుకు రూ.165 చెల్లిస్తోంది. ఇప్పుడు అదనంగా రోజూ రూ.2.35 పైసల చొప్పున 25 మంది విద్యార్థులకు రూ.58.75 పైసలు గుడ్డు పేరుతో కుకింగ్ చార్జీల్లో కోత విధిస్తోంది. దీంతో తమకు మిగిలేది రూ.103.25 మాత్రమేనని, ఇద్దరు పని చేసేయగా ఒక్కొక్కరికీ ఖర్చులతో కలిపి రూ.51.50 మాత్రమే లభిస్తుందని చెబుతున్నారు. అందువల్ల గ్యాస్‌ను ప్రభుత్వమే ఉచితంగా అందిస్తే తమకు గిట్టుబాటు అవుతుందని, పొగరహిత జిల్లా లక్ష్యం కూడా నెరవేరుతుందని పలు ఏజెన్సీల నిర్వాహకులు కోరుతున్నారు.

పెడనలోని భట్టా జ్ఞానకోటయ్య ఉన్నత పాఠశాలలో 1,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారికి మధ్యాహ్న భోజనం కోసం గ్యాస్ స్టౌపై వంట చేయాలంటే రోజుకు ఒక సిలిండర్ కావాలి. అంటే గ్యాస్‌కు రోజుకు రూ.600 నుంచి రూ.800 అవసనం. కట్టెల పొయ్యిపై ఖర్చులో కాస్త వెసలుబాటు ఉంటుంది. రూ.3,000 వెచ్చించి ఓ ట్రాక్టర్ కట్టెలు కొనుగోలు చేస్తే వారం వంట చేయవచ్చు. దీంతో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు కట్టెల పొయ్యిపైనే వంట చేస్తున్నారు.


పెడనలోని బంగళా ప్రాథమిక పాఠశాలలో 70 మంది విద్యార్థులకు ప్రతి రోజూ మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. గ్యాస్ స్టౌ పై వండితే తమకు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదని నిర్వాహకులు చెబుతున్నారు. మరోవైపు సిలిండర్ అయిపోతే



సకాలంలో అందడం లేదని, కట్టెల పొయ్యిపైనే వంట చేస్తున్నామని పేర్కొంటున్నారు. ప్రభుత్వం సబ్సిడీలో కోత విధించడంతో రోజు వారి కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

సెక్స్ రాకెట్ విచారణ వేగవంతం

- ఎవరినీ వదలొద్దని ఎస్పీ ఆదేశాలు
- తవ్వినకొద్దీ బయటపడుతున్న బాధితులు
- నకిలీ మీడియా ప్రతినిధులకు బిగుస్తున్న ఉచ్చు



గుడివాడ : కలకలం రేపిన సెక్స్ రాకెట్ కుంభకోణంలో కొందరు నకిలీ మీడియా ప్రతినిధుల పాత్ర కూడా ఉందనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. విటులకు వలవేసి, ఆపై వీడియో తీశామని, మీడియాలో రాకుండా ఉండాలంటే డబ్బు ఇవ్వాలని వీరు లక్షలాది రూపాయలు డిమాండ్ చేసినట్టు తేలింది. కేవలం నిర్వాహకుల పైనే కేసులు కట్టి ఇందులో ప్రధాన భాగస్వాములుగా ఉన్న నకిలీ మీడియా, పోలీస్ అధికారులను వదిలేశారనే విమర్శలు రావడంతో ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి విచారణ జరపాలని ఆదేశించారు. ఈ సంఘటనలో ఎవరినీ వదలొద్దని ఆయన ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. దీంతో విచారణ మరింత వేగంగా జరుపుతున్నట్లు తెలుస్తోంది.

పెరుగుతున్న బాధితుల సంఖ్య

కొద్దికాలంగా కొందరు పోలీసులు, మీడియా ప్రతినిధుల అండదండలతో జరుగుతున్న ఈ దందాలో బాధితుల సంఖ్య విచారణ చేపట్టిన కొద్దిరోజుల్లోనే వీరి బారిన పడిన వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని తెలుస్తోంది. మొదట్లో కేవలం నిర్వాహకులు ఒకరిద్దరు, నకిలీ మీడియా ప్రతినిధులు ఏడుగురిపై పోలీసులు కేసు నమోదుచేసి చేతులు దులుపుకొన్నారు. ఇందులో మీడియా, పోలీసుల పాత్ర ఉందని, ఇది సమాజానికి మంచిది కాదని విలేకరుల సమావేశంలో సీఐ తెలిపారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వన్‌టౌన్ ఎస్సైని నెలరోజులు సెలవుపై వెళ్లాలని ఆదేశించినట్లు సమాచారం. ఆయనకు అనుంగ శిష్యులుగా ఉండే మరో ఇద్దరు కానిస్టేబుళ్లు కూడా ఈ వ్యవహారంలో భాగం ఉన్నట్లు తెలుస్తోంది. గుడివాడ పట్టణంలో ఉన్న ప్రముఖ వ్యాపారులను టార్గెట్ చేసి వారిని విటులకు ఎరవేయడంతో పాటు వీడియోలు తీసి బ్లాక్ మెయిల్‌కు పాల్పడినట్లు చెబుతున్నారు. గుడ్లవల్లేరుకు చెందిన మరో వ్యాపారిని కూడా ఈ ముఠా బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు దండుకుంది.

అనతికాలంలో సంపాదన

సెక్స్ ముఠాలోని కొందరు సభ్యులు, నకిలీ మీడియా ప్రతినిధులు అనతికాలంలోనే లక్షలాది రూపాయలు సంపాదించినట్లు తెలిసింది. వీరి అడ్డగోలు సంపాదనతో ఈ ముఠాలోని కొందరు వాహనాలు కొనుగోలుచేసి విచ్చలవిడిగా జల్సాలు చేస్తున్నారు. అయితే, ముఠాలో ఉన్న వారిని వదలవద్దని ఉన్నతాధికారుల ఆదేశాలతో విచారణ వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ ముఠా సభ్యుల బారిన పడినవారు చెప్పుకోవడానికి ముందుకొస్తే మరింత సమాచారం వెలుగు చూసే అవకాశాలు ఉన్నాయి. నిందితుల కాల్‌డేటా ఆధారంగా ఎవరెవరు ఎవరికి ఫోన్ చేశారు.. అనే కోణంలో ప్రస్తుతం విచారణ జరుగుతోంది. కాల్ డేటా ఆధారంగా నకిలీ మీడియా ప్రతినిధులపై ఉచ్చు బిగిసే అవకాశం ఉంది.

రూ. 1.25కోట్లకు కుచ్చుటోపీ

వినాయక విగ్రహ తయారీదారుడి మోసం

చిల్లకల్లు (జగ్గయ్యపేట) : వినాయకుడి బొమ్మల తయారీదారుడు పలువురు వ్యాపారస్తుల వద్ద నుంచి రూ.1.25కోట్లు అప్పుగా తీసుకుని ఉడాయించిన ఘటన ఇది. వివరాలు ఇలా ఉన్నాయి. గుజరాత్‌కు చెందిన సైదేశ్ జగ్గయ్యపేట ఎంపీడీవో కార్యాలయం సమీపంలో వినాయకుడి విగ్రహాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేసుకుని 14 ఏళ్లుగా వ్యాపారం సాగిస్తున్నాడు. ఏటా వినాయకచవితికి విగ్రహాల తయారీకి గ్రామంలోని పలువురు వ్యాపారస్తుల నుంచి డబ్బును అప్పుగా తీసుకుని, అనంతరం వడ్డీతో సహా చెల్లిస్తుంటాడు. నమ్మకంగా వ్యాపారం చేస్తుండడంతో వ్యాపారులు కూడా ఆ వ్యక్తికి రుణం ఇచ్చేవారు. ఈ నేపథ్యంలో రెండేళ్లుగా గ్రామంలోని దాదాపు 50 మంది నుంచి రూ.1.25 కోట్లను సైదేశ్ అప్పుగా తీసుకున్నారు. అయితే, సోమవారం తెల్లవారుజామున సైదేశ్ కుటుంబ సభ్యులతో సహా తాను ఉంటున్న ఇళ్లు ఖాళీ చేసి పరారయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న వ్యాపారులు ఆందోళన చెందారు. వారంతా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా.. ఇది సివిల్ కేసు అని ఫిర్యాదు తీసుకోమంటూ సిబ్బంది చెప్పినట్లు వ్యాపారులు తెలిపారు.

అనుమానం పెనుభూతమై..

భార్యను బండతో కొట్టి చంపిన భర్త

గంపలగూడెం (తిరువూరు) : వేరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందన్న అనుమానంతో భార్యను భర్త కిరాతకంగా హత్య చేసిన ఘటన మండలంలోని పెనుగొలనులో సోమవారం జరిగింది. ఘటనపై మృతురాలి తల్లి దుబ్బాకు నాగేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన ఇనపనూరి లక్ష్మణ్ తన భార్య కమలకుమారి (27)ని పచ్చడి బండతో బలంగా కొట్టి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్సై శివరామకృష్ణ సంఘటన వివరాలు తెలిపారు. విస్సన్నపేట మండల పుట్రేలకు చెందిన తన అక్క కుమార్తె కమలకుమారిని లక్ష్మణ్ పన్నెండేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు. అనుమానంతో లక్ష్మణ్ రోజూ తన భార్యను వేధించేవాడు. పెద్ద మనషులు మందలించినా మార్పు రాలేదు. వేధింపులు తాళలేక ఏడాది కిందట కుమారి పుట్టింటికి వెళ్లిపోయింది. తిరిగి తొమ్మిది నెలల కిందట పెనుగొలను వచ్చింది. కొన్నిరోజులుగా మళ్లీ తన కూతురుని వేధించడం మొదలుపెట్టాడు. ఈ నేపథ్యంలో సోమవారం లక్ష్మణ్ అతని అన్న సర్వేశ్వరరావు సహకారంతో కమలకుమారిని హత్యచేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.





కమలకుమారి మృతదేహం (ఇన్‌సెట్‌లో) నిందితుడు లక్ష్మణ్

అంతర్ జిల్లా దొంగ అరెస్టు

ఒంగోలు క్రైం : అతర్ జిల్లా దొంగను ఒంగోలు తాలూకా పోలీసులు స్థానిక దక్షిణ బైపాస్‌లో అరెస్టు చేశారు. ఈ వివరాలను ఒంగోలు తాలూకా సీఐ గంగా వెంకటేశ్వర్లు సోమవారం స్టేషన్‌లో విలేకరులకు వివరించారు. ఆ వివరాలు.. నెల్లూరు జిల్లా కావలి మండలం సంకలవారితోటకు చెందిన కొమ్మాలపాటి గోవర్ధన్‌ను పోలీసులు అరెస్టు చేసి అతని నుంచి రెండు సెల్‌ఫోన్లు, రూ.25,400, రోల్డ్‌గోల్డ్ నగలు స్వాధీనం చేసుకున్నారు. అతడు నెల్లూరు, కృష్ణా జిల్లాల్లో పలు దొంగతనాలకు పాల్పడి జైలుకు కూడా వెళ్లి వచ్చాడు. జైలు నుంచి విడుదలై జిల్లాలో పలుచోట్ల దొంగతనాలకు పాల్పడ్డాడు. తాలూకా పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రగతి కాలనీలో ఒక ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు. పోలేరమ్మ గుడి హుండీ పగులగొట్టి నగదు అపహరించాడు. పేర్నమిట్టలోని ఒక ఇంట్లో రెండు సెల్‌ఫోన్లు చోరీ చేశాడు. అంతర్ జిల్లా దొంగను పట్టుకున్న ఎస్ఐ ఎస్‌సీ ప్రసాద్‌తో పాటు హెడ్‌కానిస్టేబుల్ అన్వర్‌బాషా, మౌలా, శివను ఒంగోలు డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు అభినందించారని సీఐ పేర్కొన్నారు.



దొంగను మీడియాకు చూపిస్తున్న పోలీసులు

3న 'ఉమెన్ ఆన్ వీల్స్'

లబ్బీపేట (విజయవాడ తూర్పు) : మహిళలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు సెప్టెంబరు 3న 'ఉమెన్ ఆన్ వీల్స్' పేరిట స్కూటర్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ అధ్యక్షురాలు రష్మి ఒక ప్రకటనలో తెలిపారు. క్లబ్ 50ఏళ్ల గోల్డెన్ జూబ్లీ సందర్భంగా టాప్‌గేర్ ఈవెంట్స్, మహిళా మిత్ర, విజయవాడ సిటీ పోలీస్, వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన యువతులు, మహిళలు ఈ ర్యాలీలో పాల్గొనవచ్చని, రిజిస్ట్రేషన్ ఫీజులు లేవని తెలిపారు. ర్యాలీలో పాల్గొనదలచిన వారు ఈ నెల 31లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు సెల్ 98490 81733 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

సారథి, దుట్టాపై ఎలక్షన్ కేసు కొట్టివేత

గన్నవరం : ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనపై వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కొలుసు పార్థసారథి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దుట్టా రామచంద్రరావుపై నమోదైన కేసును కొట్టివేస్తూ సోమవారం స్థానిక అదనపు జూనియన్ సివిల్ జడ్జి కోర్టు తీర్పు ఇచ్చింది. వివరాలిలా ఉన్నాయి. 2014, సాధారణ ఎన్నికల సమయంలో మండలంలోని ముస్తాబాద గ్రామంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ వైఎస్సార్ సీపీ పోస్టర్‌ను అంటించారని ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కొలుసు పార్థసారథి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దుట్టా రామచంద్రరావుపై కేసు నమోదైంది. అప్పటి నుంచి ఈ కేసు విచారణ స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, 8 ఎంఎం కోర్టులో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం విచారణలో భాగంగా సరైనా సాక్ష్యధారాలు లేకపోవడం కారణంగా న్యాయమూర్తి షర్మిల ఈ కేసును కొట్టివేసినట్లు పార్టీ లీగల్‌సెల్ కన్వీనర్ తాళ్ల పర్తి వెంకట్రావు తెలిపారు. కాగా, విచారణ నిమిత్తం పార్థసారథి, డాక్టర్ దుట్టా, పలువురు పార్టీ నాయకులు కోర్టుకు హాజరయ్యారు.

లా కమిషన్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ నిరసన

విజయవాడ లీగల్ : లా కమిషన్ ప్రతిపాదించిన న్యాయవాదుల సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాదులు సోమవారం నిరసన చేపట్టారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) నేతృత్వంలో దేశవ్యాప్తంగా నిరసన తెలియజేసింది. ఈ సందర్భంగా ఐలూ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతిపాదిత సవరణ న్యాయవాద వృత్తిని కాలరాసే విధంగా ఉందన్నారు. బార్ కౌన్సిల్‌లో న్యాయవ్యవస్థకు సంబంధం లేని వారికి ప్రాధాన్యం ఇవ్వడం వ్యవస్థను పతనం చేయడమేనన్నారు. ప్రస్తుతం న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు వదిలేసి కొత్త సమస్య తెరపైకి తెస్తున్నారని మండిపడ్డారు. బెజవాడ బార్ అసోసియేషన్ (బీబీఏ) అధ్యక్షుడు సోము కృష్ణమూర్తి మాట్లాడుతూ న్యాయవాదుల సవరణ చట్టం వల్ల న్యాయవాది తనకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బీబీఏ ప్రధాన కార్యదర్శి కందుల శ్రీనివాసరావు, ఐలూ నాయకులు సంపర దుర్గ శ్రీనివాసరావు, సీవీ సుబ్రహ్మణ్యం, బి.రవి, పి.రాంబాబు, .ధనరాజు, నాగరాజు, పద్మనాభం, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

శక్తిగుడి అమ్మవారి ఆభరణాలు మాయం?

- లేఖ రాసిన పూజారి
- ప్రభుత్వ ఉద్యోగిపై అనుమానాలు

మచిలీపట్నం టౌన్ : స్థానిక ఈడేపల్లిలోని శక్తిగుడిలో కాళికా అమ్మవారికి భక్తులు కానుకలుగా ఇచ్చిన పలు బంగారు, వెండి ఆభరణాలు మాయంకావడం కొద్దిరోజులుగా చర్చనీయాంశంగా మారింది. అమ్మవారికి భక్తులు బంగారు ముక్కు పుడకలు, గొలుసు, వెండి చీరలు, కిరీటాలు, నాలుగు కళ్లు సమర్పించారు. వీటిలో కొన్ని వస్తువులు కన్పించడం లేదనే ప్రచారం సాగుతోంది. ఆలయంలోని బీరువాలో దాచి ఉన్న ఈ ఆభరణాలను కొంతమంది పూజారిని బెదిరించి తీసుకెళ్లారనే వాదనలు వినిపిస్తున్నాయి. అమ్మవారి వస్తువులు కనిపించని వైనంపై కొంతమంది ఆలయ కమిటీ సభ్యులు పూజారిని ప్రశ్నించగా, ఆయన లిఖితపూర్వకంగా లేఖ ఇచ్చినట్లు తెలిసింది. పట్టణంలోని ఓ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి, మరో వ్యక్తి పూజారిని బెదిరించి ఈ వస్తువుల్లో కొన్నింటిని మాయం చేశారనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగికి ఈ ఆలయం కమిటీలో ఎలాంటి బాధ్యతలు లేకున్నా పెత్తనం చెలాయిస్తూ పూజారిపై బెదిరింపులకు పాల్పడుతున్నాడనే వాదనలున్నాయి. ఆలయం వద్ద ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తే ఈ ఉద్యోగి ఆగడాలు బహిర్గతమవుతాయంటున్నారు. ఈ విషయమై ఆలయ కార్యదర్శి మురళీని 'సాక్షి' వివరణ కోరగా, అమ్మవారి ఆభరణాలన్నీ ఉన్నాయని, ఎక్కడికీ పోలేదన్నారు. ఆలయ ప్రతిష్ట దెబ్బతీయాలనే కొంతమంది ఈ ప్రచారం చేస్తున్నారన్నారు.



మీ కోసం

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ పేరు	బుకింగ్ తేదీ	సరఫరా తేదీ
సారథి	28-08-17	03-09-17
శ్రీనివాస	28-08-17	03-09-17
కనకదుర్గ	28-08-17	03-09-17
శ్రీవాణి	28-08-17	03-09-17
శ్రీనివాసా (ముదినేపల్లి)	28-08-17	03-09-17
శివశివాణి	28-08-17	03-09-17

ఈ రోజు


విద్యుత్ బిల్లుల చెల్లింపు

- **ముదినేపల్లి రూరల్ :** మండలంలోని చిగురు కోటలో ఉదయం 9గంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించ వచ్చని బిల్ కలెక్టర్ మన్నన్ తెలిపారు.
- **కైకలూరు :** కైకలూరు విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఉదయం నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఏవిఎల్ శ్రీనివాసరావు చెప్పారు.
- **మండవల్లి:** మండలంలోని పెరికెగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం తొమ్మిది గంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఎస్.వి. సురేష్ తెలిపారు.

వీఐపీ డైరీ

- **ముదినేపల్లి రూరల్ :** తహసీల్దార్ ఎం.సూర్యారావు, ఎంపీడీవో కె.మణికుమార్ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారు.
- **కైకలూరు :** ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో నిఉండరు.
- తహసీల్దార్ పి.మధుసూదనరావు, ఎంపీడీవో వి.పూర్ణచంద్రరావు కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు :

వెంకటరమణ	: అర్జున్‌రెడ్డి
విజయలక్ష్మి	: జయజానికి నాయక
మాగంటి	: వివేకం

ముదినేపల్లి:

పూర్ణిమా థియేటర్	: ఫిదా

అవినీతి సొమ్ముతోనే నంద్యాల్లో విజయం

- వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డీఎన్నార్
- 30న సీఎన్నార్ గార్డెన్‌లో నియోజకవర్గ సమావేశం



కలిదిండి పార్టీ కార్యాలయం వద్ద నవరత్న పథకాల కరపత్రాలను చూపిస్తున్న డీఎన్నార్

కలిదిండి (కైకలూరు) : అవినీతి సొమ్ముతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం వల్లనే నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిందని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కలిదిండి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు నీలపాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు అవినీతి సొమ్ముతో కొనుగోలు చేసిన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి పోటీ చేయించాలన్నారు. 30వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఏలూరురోడ్ సీఎన్నార్ గార్డెన్‌లో నియోజకవర్గ పార్టీ సమావేశం జరుగుతుందన్నారు.సమావేశంలో అన్నవస్తున్నాడు, పార్టీ నవరత్నాల పథకాలపై సమీక్ష సమావేశం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని 109 గ్రామాలకు చెందిన మండల, బూత్, అనుబంధ, గౌరవ సభ్యులంతా తప్పక హాజరు కావాలని కోరారు. పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోసిన పాపారావుగౌడ్, నేతలు కందుల వెంకటేశ్వరరావు, నంబూరి బాబి, షేక్ చాన్‌భాషా, గొరిపర్తి మల్లిఖార్జునరావు, కట్టా సత్యానారాయణ, నున్న కృష్ణబాబు, పంతగాని విజయబాబు, బోయిన సత్యనారాయణ, తిరుమాని రమేష్, దొడ్డాకుల పండు, కట్టా లక్ష్మయ్య, రేవు నరసింహరావు, యాళ్ల జీవరత్నం, వై.శ్రీను, కంచర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



స్తంభం చెరువులో వినాయక విగ్రహం ఊరేగింపు

ముదినేపల్లి రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వినాయక నిమజ్జనాలు ఘనంగా జరిగాయి. ఈ గ్రామాల్లో 3 రోజుల పాటు వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించి నిమజ్జనాలు చేశారు. చిగురుకోట, చినకామనపూడి, శ్రీహరిపురం, స్తంభం చెరువు గ్రామాల్లో నిమజ్జనాలు నిర్వహించారు. విగ్రహాలు వాహనాలపై ఉంచి అందంగా అలంకరించి బ్యాండు మేళాలు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపులు నిర్వహించి స్థానిక పంటకాల్వల్లో నిమజ్జనం చేశారు.

పంట కాల్వ రేవునకు అడ్డంకుల తొలగింపు



ప్రజలకు ఇబ్బందికరంగా మారిన రేవు వద్ద రేకులు (పాత చిత్రం)

రేవు వద్ద తొలగిన అడ్డంకులు

కైకలూరు : స్థానిక షిరిడి సాయిబాబా గుడి సమీపంలోని పంట కాల్వ రేవు వద్ద అడ్డంకులను ఆలయ కమిటీ సోమవారం తొలగించింది. రేవు చేరడానికి ఇనుప రేకులు, మేకులతో కూడిన కర్రలు అడ్డుగా ఉండడంతో ప్రజలు గాయాలపాలయ్యారు. ఈ సమస్యపై ఆదివారం 'ఇలాగైతే.. ఎలా నడిచేది' అనే శీర్షికతో సాక్షిలో కథనం వెలువడింది. దీనిపై పంచాయతీ ఈవో డి.లక్ష్మీనారాయణ స్పందించారు. ఆలయ కమిటీకి అడ్డంకులు తొలగించాలని ఆదేశించారు. దీంతో సమస్య పరిష్కారమయ్యింది.

మోసంతో మా పొట్ట కొట్టొద్దు



ఎంఈవోకు వినతిపత్రం ఇస్తున్న వంట ఏజెన్సీ నిర్వాహకులు

ముదినేపల్లి రూరల్ : రెక్కలు ముక్కలు చేసుకుని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కొనసాగిస్తున్న తమ పొట్ట కొట్టొద్దని వంట ఏజెన్సీల నిర్వాహకులు ఎంఈవో బొడ్డు శ్రీనివాసరావును కోరారు. ఈ మేరకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. వారానికి రెండు రోజులు కోడిగుడ్లు విద్యార్థులకు ఇస్తుండగా దీనిని 3 రోజులు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇది తమకు గిట్టుబాటు కాదని చెప్పడంతో గుడ్ల పంపిణీ ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించిందన్నారు. అన్యాయాన్ని సరిదిద్ది తమకు చెల్లించే బిల్లుల్లో మినహాయింపుల్లేకుండా చూడాలని ఎంఈవోను కోరారు.

మీకోసం అర్జీలు నిల్

మండవల్లి : మీకోసం కార్యక్రమంలో అర్జీలేమీ రాలేదని ఎంపీడీవో వి.పూర్ణచంద్రరావు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మీకోసం కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు వేగవంతంగా పరిష్కరించాలని తెలిపారు. ఎలాంటి జాప్యం లేకుండా సమస్యల నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

రూ.30కే సన్న బియ్యం

రైతుబజారులోవిక్రయ కేంద్రం ప్రారంభం



సన్నబియ్యంను విక్రయిస్తున్న ఏఎంసీ చైర్మన్, తహసీల్దారు

కైకలూరు : మధ్య తరగతి ప్రజలకు ఇకపై సన్న బియ్యం రూ.30లకే లభ్యం కానున్నాయి. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కైకలూరు రైతుబజారు 3వ నంబరు దుకాణంలో కొనుగోలు కేంద్రాన్ని కైకలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సామర్ల శివకృష్ణ సోమవారం ప్రారంభించారు. కైకలూరు రైస్ మిల్లర్స్ అసోషియేషన్ నిర్వహణలో కొనుగోలు కేంద్రం పనిచేస్తోంది. సామర్ల శివకృష్ణ మాట్లాడుతూ నేటి మార్కెట్‌లో ప్రజలకు బియ్యం కొనుగోలులో అయోమయ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కైకలూరు తహసీల్దారు శ్రీనునాయక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రైతుబజారుల్లో సన్నబియ్యం కొనుగోలు కేంద్రాలను జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారన్నారు. రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు గాదిరాజు ఈశ్వరరాజు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. మార్కెట్ యార్డు సెక్రటరీ దాసు, జీటీపీ జనార్ధనరావు, చారీ, పచ్చిగోళ్ల రాము, కె.సత్యనారాయణ, ప్రసాద్, రాము, రాజశేఖర్, మురళీ, రైతుబజారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేగవంతంగా సీపీఎస్ సభ్యత్వ నమోదు

కానుకొల్లు(మండవల్లి): మండలంలోని కానుకొల్లు జెడ్పీ పాఠశాలలో సీపీఎస్ సభ్యత్వ నమోదు, అవగాహన కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం జరిగింది. ఎపిసీపిఎస్ఇఎ మండలశాఖ అధ్యక్షుడు కె.శ్యామ్‌సుందర్, ట్రెజరర్ బి.శేషారావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలోని సీపీఎస్ ఉద్యోగులంతా సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో జరిగే మిలియన్‌మార్చ్ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. సీపీఎస్ ఉద్యోగులు శ్రీనివాస్, ఎన్.శివ, భాగ్యకుమారి పాల్గొన్నారు.

పశువులతో ప్రమాదమే!

- బెంబేలెత్తిస్తున్న పశువుల సంచారం
- ప్రమాదాలకు గురవుతున్న వాహన చోదకులు
- ఫలించని పశువుల బందీఖాన ప్రయత్నం
- జాతీయ రహదారిపై ఆగని పశువుల సంచారం


కైకలూరు సంతమార్కెట్ వద్ద జాతీయ రహదారిపై పశువుల సంచారం

కై కలూరు : రహదారులపై పశువుల సంచారం కై కలూరు ప్రజల కంటి మీద కునుకు దూరం చేస్తోంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పాదచారులు, వాహనదారులు భయపడిపోతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా జాతీయ రహదారినే అవాసాలుగా ఏర్పాటు చేసుకుంటున్నాయి. అదిలిస్తే కొమ్ములతో కుమ్మేస్తున్నాయి. వీటి సంచారంపై పంచాయతీకి ఫిర్యాదులు పెరిగాయి. వీటి నియంత్రణకు పంచాయతీ తీసుకున్న చర్యలు ఫలించ లేదు. దీంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన కై కలూరు జాతీయ రహదారిపై సుమారు 170 పశువులు సంచరిస్తున్నాయి. ప్రతి మంగళవారం కై కలూరులో నీలం సంజీవరెడ్డి మార్కెట్‌లో వారంతపు సంత జరుగుతుంది. ఆ రోజున కూరగాయల విగ్రయదారులు పశువులతో పడే బాధ వర్ణణాతీతంగా మారింది. ఆదమరిస్తే అమాంతం పడి కూరగాలయను తినేస్తున్నాయి. ఎంత కొట్టినా వదలడం లేదు. దీంతో వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

పెరుగుతున్న ప్రమాదాలు

నడిరోడ్డుపై పశువుల సంచారం కారణంగా రోజురోజుకూ ప్రమాదాలు పెరుగుతున్నాయి. వేగంగా వస్తున్న వాహనాలకు ఒక్కసారిగా ఇవి అడ్డురావడంతో వాహనదారులు ఆస్పత్రుల పాలవుతున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సైతం విడిచారు. ప్రధానంగా రైతుబజారు. అడవి నాయుడు సెంటర్, సంతమార్కెట్, కోరుకొల్లు రోడ్ సెంటర్లో ఇవి తిష్ట వేస్తున్నాయి. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యకు ఇవి ముఖ్య కారణమవుతున్నాయి. విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది వీటిని తోలడానికి నానా పాట్లు పడుతున్నారు. విచక్షణరహితంగా రహదారులపై విడిచిపెడుతున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటేనే సమస్య పరిష్కారం అవుతుందని పలువురు భావిస్తున్నారు.

ఫలించని పంచాయతీ ప్రయోగం..

ప్రజల నుంచి ఫిర్యాదులు పెరగడంతో సర్పంచి నర్సిపల్లి అప్పారావు ఆదేశాల మేరకు రైతుబజారు ఎదురుగా ఖాళీ స్థలాన్ని బందీల దొడ్డిగా మార్చి కొన్ని పశువులను బంధించారు. వీటికి రోజు వారి తాగునీరు, గడ్డి, పోషణకు ఖర్చు చేయాల్సి వచ్చింది. యజమానులు వచ్చి రూ.500 జరిమానా చెల్లించి, ఇకపై పశువులను రోడ్లపై వదలమని చెబితేనే విడిచిపెట్టే విధంగా నిబంధన విధించారు. కేవలం 23 మంది మాత్రమే జరిమానాలు కట్టారు. తర్వాత పశువులను లారీలో ఇతర ప్రాంతాలకు తరలించడానికి సిద్ధపడ్డా చివరి నిమిషంలో ఆ కార్యక్రమం రద్దయ్యింది. దీంతో పాత సమస్య మరలా పునరావృతమయ్యింది. ఈ విషయమై పంచాయతీ ఈవో డి.లక్ష్మీనారాయణను వివరణ కోరగా పశువుల సంచారాన్ని నిరోధించడానికి పూర్తి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఘనంగా గణనాథుడి నిమజ్జనం



కైకలూరు : వినాయక చవితి మూడు రోజుల పూజలు పూర్తయిన సందర్భంగా కై కలూరు మండలంలో పలు గ్రామాల్లో బొజ్జగణపయ్య విగ్రహాల నిమజ్జనం సోమవారం అట్టహాసంగా జరిగాయి. ట్రాక్టర్లపై విగ్రహాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. కై కలూరుకు చెందిన విగ్రహాలను కాకతీయనగర్ వద్ద పోల్‌రాజ్ డ్రెయిన్‌లో నిమజ్జనం చేశారు. ఇదిలా ఉంటే వినాయక నిమజ్జనాలను పురస్కరించుకుని కాల్వల్లో నీటిని అధికారులు విడుదల చేశారు. కైకలూరు శివారు ఏలూరురోడ్ వద్ద ఎం.కృష్ణంరాజు ఏర్పాటు చేసిన రెండో వార్షిక గణేష్ నవరాత్రుల సందర్భంగా సోమవారం భారీ అన్నసమారాధన జరిగింది. మొత్తం 1700 మంది భోజనాలు చేశారు. సత్యనారాయణ, వీర్రాజు, సుబ్బరాజు, ఏసురాజు, దుర్గరాజు పర్యవేక్షించారు.

సమస్యలు పరిష్కరించాలి



ముదినేపల్లి రూరల్ : వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్రజల నుంచి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఎంపీడీవో కె.మణి కుమార్ కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో సోమవారం మీకోసం కార్యక్రమం జరిగింది. వ్యక్తిగత, సామాజిక సమస్యలను పరిష్కరించాలని ప్రజల నుంచి వచ్చే అర్జీలను నిశితంగా పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. దీనివల్ల అధికారులపై ప్రజల్లో విశ్వాసం ఏర్పడుతుందని చెప్పారు. మండలంలోని అర్హులైన పత్రికా విలేకరులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ ముదినేపల్లి ప్రెస్‌క్లబ్ తరపున జర్నలిస్టులు తహసీల్దార్ ఎం.సూర్యారావుకు అర్జీ అందజేశారు.

నంద్యాల ఎన్నికల్లో విజయంపై హర్షం

మండవల్లి : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయంపై ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తంచేశారు. స్థానిక అగ్రహారంలో సోమవారం టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు కారి రాజు, నియోజకవర్గ బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు గంగునేని వర ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పండు బుజ్జి, మల్లేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ బండి రంగారావు, ఘంటసాల వెంకటేశ్వరరావు, సుంకర బుజ్జమ్మ, లేళ్ల జాన్ బాబు, గాలి నాగయ్య, నారగాని ఏడుకొండలు, చిల్లిమంత వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'ఆలయ భూమి' వేలం రసాభాస

ఆలయ మేనేజర్‌తో స్థానికుల వాగ్వాదం
వేలంపాట వాయిదా

మండవల్లి : మండవల్లిలో కొలువై ఉన్న మల్లేశ్వరస్వామి ఆలయ భూమి వేలం పాట రసాభాసగా మారింది. పాట ప్రారంభంలోనే పాటదారుడు మూల నరసింహారావు పాటకు డిపాజిట్ కట్టగానే కొందరు యువకులు మాట్లాడుతూ గతంలో పాడిన పాట సొమ్ము సకాలంలో చెల్లించలేదని, దాదాపు 7 నెలల ఆలస్యంగా చెల్లించినందువల్ల ఇప్పుడు ఆయన పాట పాడడానికి అనర్హుడని ఎండోమెంట్స్ మేనేజర్ సి.హెచ్.శేషగిరిరావుతో వాగ్వాదానికి దిగారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇదిలా ఉండగా ఇటీవల జూన్ 5వ తేదీన ఇదే చెరువుకు వేలం జరిగింది. స్థానిక గుడివాడ సురేష్ అనే యువకుడు ఎకరం రూ. 31వేలకు పాట పాడుకున్నాడు. కొంతకాలం అయిన తర్వాత మేనేజర్ ఆయన వద్దకు వచ్చి ఉన్నతాధికారుల నుంచి పాటకు అనుమతులు రానందున పాట రద్దు చేస్తున్నట్లు చెప్పి సంతకం తీసుకున్నాడు. కట్టించుకున్న సొమ్ము తిరిగి సురేష్‌కు చెల్లించాడు. మరళా సోమవారం జరిగిన వేలం పాట వద్దకు వచ్చిన సురేష్ మాట్లాడుతూ ఎండోమెంట్స్ అధికారుల సమక్షంలో తాను గతంలో వేలం పాట పాడినందువల్ల ఆ వేలం తనకే కొట్టేయాలని వాగ్వాదానికి దిగాడు. కాగా పాట పాడడానికి కనీసం నలుగురు


ఎండోమెంట్స్ అధికారులతో వాగ్వివాదానికి దిగిన గ్రామస్తులు

డిపాజిట్‌దారులు ఉండాలని, ఇరువురే వచ్చినందువల్ల వేలం పాట వాయిదా వేస్తున్నట్లు మేనేజర్ ప్రకటించడంతో గొడవ సర్దుమణిగింది.

గాంధీ ఆశ్రమ చేపల చెరువు వేలం

శ్రీ గాంధీసేవాశ్రమ చేపల చెరువు వేలం పాట సోమవారం నిర్వహించారు. వేలంలో 2 ఎకరాల 61 సెంట్ల చెరువును ఏడాదికి రూ. 1లక్ష 75వేలకు నల్లమోతు పాండురంగారావు పాడుకున్నాడు. 1-9-2017 నుంచి 31-8-2020 వరకు 3 సంవత్సరాల కాలం ఆయన హక్కుదారుడిగా ఉంటాడని మేనేజర్ తెలిపారు. మల్లేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బండి రంగారావు, కొతవరం ఈవో కె.వి.ఎల్.శ్రీనివాసరావు, సిబ్బంది ప్రసాద్, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

గణేషుడి లడ్డూ దక్కించుకున్న నాగరాజు


వేలంలో గణేష్ లడ్డూని చేజిక్కించుకున్న నాగరాజు

మండవల్లి : మండవల్లి ఆదివినాయక ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినియకచవితి వేడుకల్లో భాగంగా సోమవారం లడ్డూ వేలం నిర్వహించారు. జొన్నగడ్డ నాగరాజు రూ. 2వేల500కు స్వామి లడ్డూను దక్కించుకున్నారు. ఎనిమిది సంవత్సరాల నుంచి నాగరాజు శ్రీకృష్ణాలయం వద్ద లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. తొమ్మిదో సంవత్సరం ఆటోయూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేలం లడ్డూను చేజిక్కించుకోవడం గమనార్హం.

సేవలను సద్వినియోగం చేసుకోవాలి


అర్జీ తీసుకుంటున్న ఎంపీడీవో దివాకర్

కైకలూరు : ప్రభుత్వ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో డి.దివాకర్ చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం 'మీ కోసం' కార్యక్రమం జరిగింది. మొత్తం మండలం నుంచి 16 అర్జీలు అందాయి. గ్రామాల్లో సమస్యలను అర్జీల రూపంలో అందిస్తే పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈవోపీఆర్‌డి అరుణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు డి.లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, రామలక్ష్మి, రామరాజు, శ్రీనివాసరావు, రవికిరణ్, రత్నారావు పాల్గొన్నారు.

యూటీఎఫ్ అధ్యక్షుడి తొలగింపు

ముదినేపల్లి రూరల్ : యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష పదవి నుంచి పి.రాముని తొలగిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.పి.మనోహర్, ప్రధాన కార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారని సంఘం రాష్ట్ర కౌన్సిలర్ జి.రమేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధ్యక్షుడు రాము సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఈ చర్య తీసుకున్నట్లు ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉండగా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు రాము గతవారమే ప్రకటించడం గమనార్హం.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం** : రూ.300 దర్శనం టికెట్లు సెప్టెంబర్ 6వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్నాయి.
- **వసతి గదులు** : అక్టోబర్ 26వ తేదీ నుంచి నవంబర్ 24 వరకు గదులు అందుబాటులో ఉన్నాయి.
- **ఆర్జిత సేవలు** : ఈ టికెట్లు సెప్టెంబర్ నెలలో అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావలెను.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం** : రోజూ మధ్యాహ్నం 1.30 గంటలకు – ఒకరికి రూ.200
- **అష్టదళ పాద పద్మారాధన** : ప్రతి మంగళవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.1250
- **సుప్రభాతం** : రోజూ ఉదయం 2.30 గంటలకు – ఒకరికి రూ.120
- **ఊంజల సేవ** : రోజూ మధ్యాహ్నం ఒంటి గంటకు – ఒకరికి రూ.200
- **వసంతోత్సవం** : రోజూ మధ్యాహ్నం 2.30 గంటలకు – ఒకరికి రూ.300
- **నిజపాదదర్శనం** : ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.200
- **విశేషపూజ** : ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – ఒకరికి రూ.600
- **కల్యాణం** : రోజూ మధ్యాహ్నం 12 గంటలకు – జంటకు రూ.1000 తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి. దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు. ఆర్జిత సేవల టికెట్లను 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు** : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి 3 నుంచి సాయంత్రం 6గంటల రకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	ఖాళీ లేవు
రూ.50 గదులు –	ఖాళీ లేవు
రూ.100 గదులు –	ఖాళీ లేవు
రూ.500 గదులు –	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

వెల్లివిరిసిన ఆహ్లాదం


రూ.20 లక్షలతో కేఎల్‌రావు విగ్రహం వద్ద ఐలాండ్ ఏర్పాటు



ఐలాండ్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్, ఎంపీ, మేయర్

విజయవాడ సెంట్రల్ : స్థానిక పాతబస్టాండ్ ఎదురుగా కేఎల్ రావు విగ్రహం వద్ద రూ.20 లక్షలతో ఐలాండ్‌ను అభివృద్ధి చేశారు. సోమవారం రాత్రి కమిషనర్ జె.నివాస్, ఎంపీ కేశినేని నాని, మేయర్ కోనేరు శ్రీధర్ దీన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరవాసులకు ఆహ్లాదాన్ని అందించడంలో భాగంగా ఐలాండ్‌ను అభివృద్ధి చేశామన్నారు. లైటింగ్, నాజిల్ బాల్ వాటర్ ఫౌంటేన్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. స్టాండ్‌స్టోన్‌తో బుద్ధుడి బొమ్మ, వాల్ క్రాఫ్టింగ్, గ్రీనరీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని వివరించారు. ఇటీవల అభివృద్ధి చేసిన రాఘవయ్య పార్కుకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. రాబోయే కాలంలో రాజీవ్‌గాంధీ పార్కులో మ్యూజికల్ ఫౌంటేన్, రోజ్‌గార్డెన్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ ఐలాండ్స్‌ను సుందరీకరించనున్నట్లు వెల్లడించారు. డెప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణరావు, కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు.
- 3 గంటలకు దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ
- 4 గంటలకు ఖడ్గమాల పూజ
- ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం
- 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ
- 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం
- 9 గంటలకు లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం
- 11 గంటలకు సౌభాగ్యప్రదాయినీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 4 గంటలకు స్వర్ణపుష్పార్చన
- 6 గంటలకు పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

– ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమం)

వీఐపీ డైరీ

- బందరు ఎంపీ, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు శుక్రవారం రాజమండ్రిలో ఉంటారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ మచిలీపట్నంలో ఉంటారు.
- కలెక్టర్ బి.లక్ష్మీకాంతం నాగాయలంక, పెదపారుపూడి. అనంతరం విజయవాడ వెళ్తారు.
- జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, జాయింట్ కలెక్టర్–2 డి.మార్కండేయులు విజయవాడలో ఉంటారు.
- జెడ్పీసీఈవో శ్రీదేవి బందరులో ఉంటారు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	95, 103, 114
చికెన్ విత్ స్కిన్	:	184
చికెన్ విత్ స్కిన్‌లెస్	:	194

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

గుంటూరు/విజయవాడ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

33.8°/24.8° / 30.3°/25.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రిమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

ధర్నాలతో దద్దరిల్లిన కలెక్టరేట్

కలెక్టరేట్ సోమవారం ధర్నాలతో దద్దరిల్లింది. వివిధ సమస్యలపై ప్రజాసంఘాలు ఆందోళన చేపట్టాయి. మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా దళిత జేఏసీ నాయకులు రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. న్యాయం చేయాలని బుడమేరు బాధితులు ధర్నా నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, రజక వృత్తిదారులు ధర్నా చేశారు. పెడనకు చెందిన మహిళలు మద్యంషాపు తొలగించాలని నిరసన తెలిపారు. – చిలకలపూడి(మచిలీపట్నం)

మంత్రి ఆదిపై చర్య తీసుకోవాలి

దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలు చేయటం దారుణమని దళిత జేఏసీ నాయకులు ఆరోపించారు. మంత్రిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. జేఏసీ రాష్ట్ర నాయకుడు మారుమూడి విక్టర్‌ప్రసాద్ మాట్లాడుతూ ఆదిని మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆనందబాబు, సాల్మన్‌రాజు, బూరగ రామారావు, చీకటి రాజేశ్వరరావు, ఎంఎస్ ప్రాన్, జె.వినోదరావు, కె.చంద్రశేఖర్, ఎం.కోటేశ్వరరావు పాల్గొన్నారు.



దళిత జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష

‘మధ్యాహ్న భోజన’ కార్మికుల నిరసన



మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న నిర్వాహకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, రాష్ట్ర శ్రామిక మహిళా కార్యదర్శి శైలజ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించటం వలన నాణ్యమైన ఆహారం అందటం లేదన్నారు. కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు డి.భాగ్యలక్ష్మి, ఎం. నాగరాజు, కట్టా హేమసుందరరావు, ఏఐటీయూసీ నాయకులు లింగం ఫిలిప్ పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సమస్యలపై..



రజక వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. సంఘ జిల్లా కార్యదర్శి కాటూరి నాగభూషణం మాట్లాడుతూ రజక సొసైటీలకు బ్యాంకులతో నిమిత్తం లేకుండా 90 శాతం సబ్సిడీతో ప్రతి సొసైటీకి రుణాలు అందజేయాలన్నారు. వృత్తిరీత్యా చనిపోయిన రైతులకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా, బొగ్గును సబ్సిడీపై సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సీహెచ్ వెంకటరెడ్డియ్య, రాజారావు, పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మద్యం షాపు తొలగించాలి



నిరసన తెలుపుతున్న మహిళలు

పెడన పట్టణంలోని కొత్తపేట రైల్వేగేటు సమీపంలో రామాలయం వద్ద ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలని కలెక్టరేట్ వద్ద ప్రాంత మహిళలు ధర్నా నిర్వహించారు. సీపీఎం నాయకులు ఎస్.మూర్తిరాజు మాట్లాడుతూ ఎక్సైజ్‌శాఖ నిబంధనలను అతిక్రమిస్తూ మద్యంషాపు ఏర్పాటు చేశారన్నారు. దీనికారణంగా ఈ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మహిళలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారని చెప్పారు. కౌన్సిలర్ పిచ్చుక సతీష్, సీపీఐ నాయకులు కట్టా హేమసుందరరావు, సీపీఎం నాయకులు గౌరు రాజు, పి.మురళి పాల్గొన్నారు.

బుడమేరు బాధితులకు న్యాయం చేయండి..

బుడమేరు కాలువ ఆధునికీకరణ పనుల్లో భాగంగా నందివాడ మండలంలోని అరిపిరాల, పెదలింగాల, ఉంగుటూరు మండలంలోని ఓంద్రపాడు గ్రామాల రైతులకు మాత్రమే నష్టపరిహారం చెల్లించారని నందివాడ మండలంలోని మూడు గ్రామాల రైతులకు, పెదపారుపూడి మండలం మోపద్రు, ఉంగుటూరు మండలంలోని గ్రామాల రైతులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. భూములు కోల్పోయిన రైతులకు త్వరితగతిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

మీకోసంలో జిల్లా ప్రథమం

● కలెక్టర్ లక్ష్మీకాంతం



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, చిత్రంలో జేసీ చంద్రుడు

చిలకలపూడి(మచిలీపట్నం) : మీకోసం కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరి ష్కారంలో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో సోమవారం మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కలెక్టర్‌తో పాటు జేసీ గంధం చంద్రుడు, డీఆర్డీఏ పీడీ చంద్రశేఖరరాజు, బందరు ఆర్డీఓ పి.సాయిబాబు ప్రజల నుంచి అర్జీ లు స్వీకరించారు. తొలుత కలెక్టర్ మాట్లాడుతూ మీకోసం ప్రారంభిం చిన నాటి నుంచి ఇప్పటి వరకు 12.21 లక్షల అర్జీలు రాగా ఇప్పటి వర కు 12.16 లక్షల అర్జీలను పరిష్కరించినట్లు తెలిపారు. ‘పల్లెనిద్ర’ ద్వారా గ్రామాల్లో సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ‘ఎక్స్‌పోరా’ ద్వారా జిల్లాలో పెదపారుపూడి, నిమ్మకూరు, ఆత్కూరు గ్రామాల్లో వంద శాతం సిమెంటు రోడ్ల నిర్మాణం చేస్తున్నామని వివరించారు. జిల్లాలో 700 అంగన్‌వాడీ భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

కలెక్టరేట్‌లో కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ :

కలెక్టరేట్‌లో త్వరలో కమాండ్ కమ్యూనికేషన్ సెంటరును ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీకాంతం మీకోసంలో ప్రకటించారు. ఇందుకోసం కలెక్టరేట్‌లో వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించాలని బందరు ఆర్డీఓను ఆదేశించారు. సమావేశంలో డీఎస్ఓ జి.నాగేశ్వరరావు, సీపీఓ వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ డీడీ యాకూబ్‌బాషా, ఐసీడీఎస్ పీడీ కృష్ణకుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎన్‌వీవీ సత్యనారాయణ, డ్వామా పీడీ బి.రాజగోపాల్, బీసీ సంక్షేమశాఖ డీడీ ఆర్ యుగంధర్ పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాలు

ప్రతి పంచాయతీలో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీకాంతం తెలిపారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మండలాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు.

దివ్యాంగులకు సైకిల్ అందజేత

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో మీకోసంలో అంధులకు వైద్యం చేయించాలని సోమవారం వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ స్పందిస్తూ ముగ్గురు అంధులకు ఆపరేషన్ చేయించాలని డీఎంహెచ్ఓ శాస్త్రిని ఆదేశించారు. కలిదిండి మండలం మట్టగుంట్లజీ చెందిన వికలాంగుడు కోకా శ్రీనివాసరావు ట్రైసైకిల్ అందజేయాలని వినతిపత్రం ఇచ్చారు. దీంతో కలెక్టర్ వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వెంటనే ట్రైసైకిల్ తెప్పించి శ్రీనివాసరావుకు అందజేశారు.

కలెక్టర్‌ను కలిసిన ఏఎస్పీ సాయికృష్ణ

కలెక్టర్ బి.లక్ష్మీకాంతాన్ని అడిషనల్ ఎస్పీ సాయికృష్ణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన సోమవారం మీకోసంలో కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక

భవానీపురం(విజయవాడ వెస్ట్) : జిల్లాలోని అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున పారిశుధ్య పనులు చేపట్టి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. సోమవారం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

నేరాలపై నిఘా పెట్టాలి : ఎస్పీ



కోనేరుసెంటర్(మచిలీపట్నం) : నేరాలపై నిరంతరం నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్‌సెల్‌లో అర్జీలు తీసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ న్యాయం కోసం స్టేషన్‌లను ఆశ్రయించే బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రీవెన్‌సెల్‌లో వచ్చిన అర్జీలపై స్పందించిన ఆయన ఫోన్‌లో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

చిన్నారుల్లో గుండె సమస్యలు అధికం

పిడియాట్రిక్ కార్డియాలజిస్ట్ విక్రమ్



మాట్లాడుతున్న యూకేకు చెందిన డాక్టర్ విక్రమ్

లబ్బీపేట(విజయవాడ ఈస్ట్) : ఆంధ్రప్రదేశ్‌లో గుండె సంబంధింత సమస్యలతో బాధపడుతున్న చిన్నారులు ఎక్కువగానే ఉన్నారని, యూకేకు చెందిన పిడియాట్రిక్ కార్డియాలజిస్ట్ విక్రమ్ కుడుముల తెలిపారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పిడియాట్రిక్స్(ఐఏపీ), ఏపీ, కృష్ణా శాఖలు, ఆంధ్రా హాస్పిటల్స్ సంయుక్తంగా పిల్లల అత్యవసర ప్రాణాపాయ జబ్బులు, ఇంటెన్సివ్ కేర్ వైద్యం అనే అంశంపై కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ సదస్సు సోమవారం నిర్వహించారు. మహాత్మా గాంధీ రోడ్డులోని హోటల్ డీవీ మానర్‌లో నిర్వహించిన సదస్సులో డాక్టర్ విక్రమ్ మాట్లాడుతూ పిల్లల్లో పుట్టుకతోనే తలెత్తే గుండె లోపాలను గుర్తించడం కీలకమని చెప్పారు. పుట్టుకతోనే క్లిష్ట తరమైన గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు సకాలంలో వైద్యం అందించకుంటే ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చునని చెప్పారు. అనంతరం యూకేకు చెందిన డాక్టర్ జోహ్, డాక్టర్ జులియాలు ఇంటెన్సివ్‌కేర్ వైద్యం అందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆంధ్రా హాస్పిటల్స్ పిడియాట్రిక్ చీఫ్ డాక్టర్ పాతూరి రామారావు మాట్లాడుతూ పిల్లల్లో వచ్చే గుండె జబ్బులను గుర్తించి ప్రతి మూడు నెలలకు ఒకసారి ఐఏపీ సహకారంలో అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఏపీ ప్రతినిధులు దుర్గాప్రసాద్, సాయిప్రసాద్, మల్లికార్జునరావు, డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

కూల్చిన మసీదులను తిరిగి నిర్మించాలి

– ఎంఐఎం నగర శాఖ ఆధ్వర్యంలో ధర్నా



ధర్నా చేస్తున్న ఎంఐఎం నాయకులు

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్) : రోడ్ల విస్తరణ పేరుతో కూల్చివేసిన మసీదులు, ఖబర్‌స్థాన్, ఈద్గాలను అదే స్థలంలో నిర్మించాలని కోరుతూ ఎంఐఎం నగర శాఖ ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో సోమవారం ధర్నా నిర్వహించారు. శాఖ అధ్యక్షుడు షేక్ అల్తాఫ్ మాట్లాడుతూ బందరు రోడ్డు విస్తరణలో భాగంగా 250 ఏళ్ల చరిత్ర కలిగిన మస్జీద్ ఆలీని రాత్రికి రాత్రే కూల్చివేశారన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద దర్గా హజరత్ హుస్సేన్ షా ఖాదరికి చెందిన వక్ఫ్ భూమిని తీసుకున్నారన్నారు. కూల్చివేసిన అబుబకర్ మసీద్ అక్కడే నిర్మించాలని కోరారు.ముస్లిం మైనార్టీల విద్యాభివృద్ధి కోసం బాలబాలికలకు వేర్వేరుగా రెసిడెన్షియల్స్ నిర్మించాలని కోరారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ధర్నాలో ఎంఐఎం నగర కార్యదర్శి కరీముల్లా, నాయకులు రహమాన్, మస్తాన ఇక్బాల్, సాధిక్, అమీర్, షేక్ జానీ పాల్గొన్నారు.

పాముకాటుకు అప్రమత్తతే శ్రీరామరక్ష

వర్షాకాలం వస్తే వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతుంది. రైతులు, రైతు కూలీలు పొలం పనుల్లో నిమగ్నమవుతారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ముమ్మరంగా వ్యవసాయ పనులు జరిగే ఈ సీజన్ రైతులకు, రైతుకూలీలకు ప్రాణాపాయంగా కూడా పరిణమిస్తోంది. ఎందుకంటే ఈ కాలంలోనే ఎక్కువగా పొలాల్లో పాముకాట్లకు గురై మరణాలు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పాముకాటుకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'సాక్షి' అందిస్తున్న కథనం.



తెనాలి :

- తెనాలి డివిజను రేపల్లె శివారులో ఈనెల 21న వరినాట్లు వేస్తున్న యార్లగడ్డ కుమారి (57) పాము కాటుకు గురైంది. తోటి కూలీలు ఆటోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.
- అదే రోజున గుంటూరు జిల్లా బొల్లాపల్లి మండలం పేరూరుపాడులో పొలం పనుల్లో ఉన్న పోకా బ్రహ్మయ్య (27) పాముకాటు వేయడంతో స్పృహ తప్పి పడిపోయాడు. వైద్యశాలకు తరలిస్తుండగానే మార్గమధ్యంలో కన్నుమూశాడు.
- 24వ తేదీన గుంటూరు జిలా పెదకూరపాడు మండలం పీసపాడుకు చెందిన వ్యవసాయ కూలి గొర్రెపాటి బ్రహ్మయ్య (30) సాయంత్రం పొలంనుంచి తిరిగొస్తుండగా, పాము కరిచింది. సత్తెనపల్లి వైద్యశాలకు తీసుకువెళుతుండగానే చనిపోయాడు. ప్రాణాలను బలితీసుకుంటున్న విషాదాలకు ఈ ఉదంతాలే నిదర్శనం.

ఏటా 50 వేల మంది మరణిస్తున్నారు

ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 లక్షల మంది పాముకాటుకు లోనవుతున్నట్టు సమాచారం. మనదేశంలో రెండు లక్షల మందికి పాముకాటుకు గురవుతూ వీరిలో 50 వేలమంది మరణిస్తున్నట్టు అధికారిక అంచనా. కేవలం ఒక ఐర్లాండ్ దేశంలో మినహా ప్రపంచమంతా పాముల సంచారం ఉంది. అన్ని ప్రాంతాల్లో కలిపి 3 వేల జాతుల పాములున్నాయి. మనదేశంలో 250 జాతులుంటే అందులో 52 విషసర్పాలుగా తేల్చారు. విదేశాలతో పోల్చుకుంటే పాముకాటు మరణాలు మనదేశంలోనే అధికం.

వర్షాలతో ఆరంభమయ్యే పాముల బెడద

కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఖరీఫ్ సీజనులో పాముల బెడద కూడా హెచ్చుగా ఉంటుంది. రెండోపంట తర్వాత రైతులు పెద్దగా పొలం వెళ్లరు. వేసవిలో ఖాళీగా ఉండే పంట భూములను పాములు ఆవాసం చేసుకుంటాయి. ఎలుకలు, కప్పలను ఆహారంగా తీసుకుంటాయి. వర్షాకాలంలో వరినాట్లు, ఇతర వ్యవసాయ పనులతో పాటు పంటకు నీరు పెట్టేందుకు రాత్రి వేళల్లో పొలం వెళుతుండే రైతులు, రైతుకూలీలకు పాములు ప్రాణసంకటంగా పరిణమిస్తాయి. జూన్ నుంచి సెప్టెంబరు వరకు పాములు, ఇతర విషపురుగుల బెడద తప్పనిసరిగా ఉంటుంది.

ఇళ్ల చుట్టూ పరిశుభ్రత అవసరం...

ఇళ్ల చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలి. చెత్తాచెదారం, ముళ్ల పొదలు ఉంటే పాములకు నిలయాలని గుర్తుంచుకోవాలి. గోడల పక్కన మరుగు ఉండకూడదు. అలావుంటే అక్కడా పాములు చేరతాయి. కట్టెలు, బాదులు గోడలకు చేరేసివుంటే వాటిపైనుంచి పాములు ఇళ్లలోకి చేరే అవకాశం ఉంటుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వెలుతురూ సక్రమంగా ఉండేలా చూడాలి. ఇళ్ల ఆవరణల్లో ఉండే పశువుల కొట్టాల్లోనూ మదుగులు లేకుండా చూడాలి.

పాముకాటు లక్షణాలు...

పాముకాటు సంభవించినపుడు నోటివెంట నురుగు రావడం, చూపు రెండు దృశ్యాలుగా కనిపించడం, తలనొప్పి, తలతిరుగుడు వంటి లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ప్రీ పెరాల్టిక్, పెరాల్టిక్ లక్షణాలుగా విభజిస్తారు. ఈ లక్షణాలు కనిపిస్తే రోగికి యాంటీవెనమ్ డోస్ ఇవ్వాలి. మొదట పది వైల్స్ యాంటీవెనమ్, ఆరుగంటల తర్వాత మరో పది వైల్స్ డోసు ఇవ్వాలి. ఆ తర్వాత కూడా రోగి ఆరోగ్య పరిస్థితి బాగులేకుంటే చివరి డోసుగా 5–10 వైల్స్ యాంటీవెనమ్ ఇవ్వాలి.

ప్రాథమిక జాగ్రత్తలు...

- ప్రాథమిక చర్యగా పాము కాటువేసిన భాగాన్ని నీటితో కడగకూడదు. కరిచిన చోట చర్మంపై పాము విషం, అది ప్రమాదకరమా? కాదా? అనేది తెలుసుకునేందుకు ఉపకరిస్తుంది. పాము కరిచినచోట గట్టిగా బ్యాండేజి కట్టాలి. ఆ భాగానికి పైన, దిగువన కూడా మరింత గట్టిగా బ్యాండేజీ చుట్టాలి. బాధితుడిని పరుగెత్తించడం వంటివి చేయరాదు. వెంటనే చికిత్స కోసం దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి.
- పాముకాటు బాధితులకు చికిత్స చేయటంలో కరిచిన పాము విషపూరితమా? కాదా? అనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం. చాలా సందర్భాల్లో ఇది సాధ్యం కాకపోవచ్చు.

పాములు...విషప్రభావం...

పాముల్లో చాలావాటికి విషం ఉండదు. తాచు, కట్లపాము వంటి 15 శాతం ప్రమాదకరమైన సర్ప జాతులతోనే ప్రాణాపాయం ఉంటుంది. సాధారణంగా 50 శాతం పాముకాట్లు విషం, ప్రమాదం లేని మామూలు గాయాలే. సాధారణ చికిత్స తీసుకుంటే నయమవుతాయి.

కట్లపాము : ఇది కాటేసిన క్షణాల్లోనే విషం రక్తకణాల్లో కలుస్తుంది. వెంటనే ఆసుపత్రిలో చేర్పించాలి.

నాగుపాము : దేశంలోని విషపూరిత పాముల్లో ఒకటి. ఇది కాటేసిన 15 నిముషాల్లోనే శరీరంలోకి విషం ఎక్కుతుంది.

రక్తపింజర : ఇది కాటేసిన రెండు గంటల తర్వాత విషం ఎక్కుతుంది.

జెర్రిపోతు : ఇది కాటేసినా విషం ఉండదు. కాటు వేసిన చోట సాధారణ చికిత్స చేయించడం మంచిది.

మందులు పుష్కలం



పాముకాటుకు గురైన వారు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో పాముకాటు మందులు అందుబాటులో ఉన్నాయి. పాముకాటు జరిగితే వెంటనే దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి. అవసరమైన చికిత్స చేయించాలి. నాటువైద్యంతో ఎలాంటి ప్రయోజనం లేదు. నిర్లక్ష్యం చేసినా, మంత్రాలకు వెళ్లినా ప్రాణాపాయం.

– డాక్టర్ సనత్‌కుమారి. సూపరింటెండెంట్, తెనాలి జిల్లా వైద్యశాల

తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

- వర్షాకాలంలో పంటపొలాల్లో, ఇళ్ల వద్ద పాములు సంచరిస్తుంటాయి. వాటి ఉనికికి ప్రమాదమనుకున్నపుడు కాటు వేస్తాయి. అందుకోసం మన జాగ్రత్తలో మనం ఉండాలి.
- పొలాల గట్లపై వెళ్లేటపుడు కర్ర చప్పుడు చేస్తూ నడవడం మంచిది. కిర్రుచెప్పులు మరీ మంచిది.
- ముఖ్యంగా రాత్రివేళల్లో మోటారు వేయడానికో, నీరు పెట్టడానికో వెళ్లేటప్పుడు విధిగా టార్చిలైటు, చెప్పులతో వెళ్లాలి.
- గడ్డివామిలోంచి గడ్డి దూసేటప్పుడు, అక్కడ దుంగలు, కట్టెలు కదిలించినపుడు జాగ్రత్తగా ఉండాలి.
- పాముకాటు కన్నా షాక్‌తోనే చాలామంది గుండెపోటు తెచ్చుకుంటారు. దీనికితోడు ఇంట్లోవారు, ఇరుగుపొరుగు వారు ధైర్యం చెప్పకుండా ఏడుపులు పెడబొబ్బలు మొదలుపెడితే బాధితుడి పరిస్థితి మరింత ఆదోళనకరంగా తయారవుతుంది.
- ఆకుపసరులతో నాటువైద్యం చేయించకూడదు.
- మంత్రాలు, మూఢనమ్మకాలకు పోతే అసలుకే మోసం.

కేంద్ర మంత్రి జోక్యంతో హజ్ వీసా

సాక్షి, అమరావతి : హజ్ యాత్ర కోసం వెళ్లాల్సిన ఓ వ్యక్తి పాస్‌పోర్టు పోగొట్టుకోగా, కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ సహాయం అందించి తిరిగి పాస్‌పోర్టు ఇప్పించారని హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ హుస్సేన్ తెలిపారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లికి చెందిన అబ్దుల్ ఖయ్యాం గోలి సోడా షాప్ నిర్వహించుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. ఈ నెల 19వ తేదీ రాత్రి విమానంలో హైదరాబాద్ నుంచి ఖయ్యాం అతని భార్య షేక్ ఫాతిమూన్‌తో కలిసి హజ్ యాత్రకు వెళ్లాల్సి వుంది. అయితే ఇమిగ్రేషన్ చెక్ అయిన తరువాత హజ్ టెర్మినల్‌లో అతని బ్యాగ్ పోయింది. వేరే యాత్రికుడు తీసుకొని విమానం ఎక్కాడు. అందులో పాస్‌పోర్ట్ ఉండడం వల్ల ఖయ్యాం అతని భార్య యాత్ర రద్దు అయింది. ఏపీ స్టేట్ హజ్ కమిటీ చొరవతో ఖయ్యాంకు మళ్లీ పాస్‌పోర్ట్ ఇప్పించి హజ్ యాత్రకు పంపడానికి కృషి చేసింది. అయితే సౌదీ ఎంబసీ వీసాలు ఇవ్వడం బంద్ కావడంతో సెంట్రల్ హజ్ కమిటీ ఖయ్యాంకు వీసా మళ్లీ ఇప్పించడం సాధ్యం కాదని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఏపీ హజ్ కమిటీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయను ఆశ్రయించింది. కేంద్ర మంత్రి జోక్యం చేసుకోవడంతో సౌదీ ఎంబసీ ఖయ్యాంకు వీసా జారీ చేసింది. సెంట్రల్ హజ్ కమిటీ ఈ నెల 26వ తేదీన ముంబయి నుంచి జిద్దా వెళ్లే విమానంలో ఖయ్యాం దంపతులను హజ్ యాత్రకు పంపింది.

ఆత్మహత్యలకు పాల్పడవద్దు



మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

- సెప్టెంబర్ 17లోగా ప్రభుత్వం దిగిరాకపోతే సచివాలయం ముట్టడిస్తాం
- అగ్రిగోల్డ్ బాధితులకు అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల విజ్ఞప్తి

గాంధీనగర్(విజయవాడ) : అగ్రిగోల్డ్ బాధితులకు భరోసా కల్పించేందుకే చైతన్యయాత్ర చేపట్టినట్టు అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు. ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకున్న వారికి ప్రభుత్వం ప్రకటించిన రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా తక్షణమే అందజేయాలన్నారు. పటిష్టమైన చట్టం తీసుకువచ్చి అగ్రిగోల్డ్ వంటి కుంభకోణాలు జరగకుండా చూస్తామంటూ చంద్రబాబు ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. సంస్థ ఆస్తులను వేలం వేసి వచ్చిన సొమ్మును బాధితులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. సంస్థకు రూ.29 వేల కోట్ల విలువైన ఆస్తులున్నాయని చెప్పే యాజమాన్యం కానీ, ప్రభుత్వం కానీ ఎటాచ్ చేసిన ఆస్తుల వేలానికి ముందుకు రావడం లేదన్నారు. కోర్టుల్లో వేలం ప్రక్రియను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 13లక్షల మంది బాధితులకు రూ.1180 కోట్లు చెల్లించాలని కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని ప్రకటించారు. శ్రీకాకుళంలో ప్రారంభమైన చైతన్యయాత్ర అనంతపురం జిల్లాలో సెప్టెంబర్ 17న ముగుస్తుందన్నారు. ఈలోగా ప్రభుత్వం బాధితులను ఆదుకోకపోతే జాతీయ రహదారులు దిగ్బంధనం ,చేస్తామని, సచివాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. మీట్‌ది ప్రెస్ కార్యక్రమంలో ఏజేయూ ఉపాధ్యక్షుడు అంబటి ఆంజనేయులు, విశాలాంధ్ర ఎడిటర్ ముత్యాల ప్రసాద్, ఏపీయూడబ్ల్యూజే నాయకులు కె.జయరాజ్, షేక్ బాబు పాల్గొన్నారు.

సీఎంఓహెచ్ గోపీనాయక్‌పై సస్పెన్షన్ వేటు



- వెంటాడిన పాత తప్పులు
- పీఆర్‌సీ మంజూరులో అక్రమాలే కారణం
- సరెండర్ చేసిన అధికారులు
- ఏఎంహెచ్‌ఓ–2కు ఇన్‌చార్జి

విజయవాడ సెంట్రల్ : నగర పాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఎం.గోపీనాయక్‌ను సస్పెండ్ చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు జిల్లాలో డీఎంఅండ్‌హెచ్‌ఓగా 2010లో గోపీనాయక్ విధులు నిర్వహించిన సమయంలో ఉద్యోగుల పీఆర్‌సీ మంజూరులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. సుమారు రూ.1.25 కోట్ల మేర దుర్వినియోగం జరిగినట్టు భోగట్టా. దీనిపై అప్పట్లో నాయక్‌పై చార్జెస్ ఫ్రేం చేశారు. ఆరు నెలల క్రితం ప్రభుత్వం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. నిధులు దుర్వినియోగం అయినట్టు విచారణలో బహిర్గతం కావడంతో ఆయన్ను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరాయి. కమిషనర్ జె.నివాస్ ఆదేశం మేరకు పరిపాలనా విభాగం (సీసెక్షన్) అధికారులు గోపీనాయక్‌ను సరెండర్ చేశారు. ఏఎంహెచ్‌ఓ–2 బాబూ శ్రీనివాస్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. సీఎంఓహెచ్ గోపీనాయక్‌ను మాతృశాఖకు సరెండర్ చేయాల్సిందిగా వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య నాలుగు నెలల క్రితమే ఆదేశాలిచ్చారు. అయితే తాను కొత్తగా విధుల్లో చేరాను కాబట్టి అవగాహన వచ్చేవరకు ఉండాల్సిందిగా కమిషనర్ ఇప్పటివరకు గోపీనాయక్‌ను కొనసాగించారు.

తెలుగు..వెలుగేది !

- తెలుగు భాష అభివృద్ధికి చర్యలు శూన్యం
- మాతృభాషను సాగనంపేందుకు యత్నం
- ప్రాథమిక విద్య నుంచి దూరం చేసే కుట్ర
- ఆందోళనలో భాషా ప్రేమికులు

అమ్మ భాష మాతృభాష.. సృజనకు నుడికారం నేర్పించేది మాతృభాష. అందులోనూ తెలుగుకు ప్రత్యేక స్థానం ఉంది. చక్కని పలుకు బడులకు, నుడికారములకు తెలుగు భాషయే పుట్టిల్లు. చక్కని కవితలల్లికలలో జిగిబిగికి ప్రదర్శించిన కమ్మని భాష. ప్రస్తుత పాలకులు భాషపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. నేడు గిడుగు రామ్మూర్తి జయంతి, మాతృభాష దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..

విజయవాడ కల్చరల్/ పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట) : 'దేశభాషలందు తెలుగులెస్స' అని శ్రీకృష్ణదేవరాయలు కొనియాడిన తెలుగు ప్రస్తుతం ఉనికి చాటుకునేందుకు ఆపసోపాలు పడుతోంది. ప్రస్తుతం పాఠశాలలు తెలుగు భాషను దూరం చేస్తున్నాయి. అర్థంకాని భాషలో తామేం చదువుతున్నామో చిన్నారులకు తెలియని పరిస్థితి. తెలుగు భాషలో బోధన, అధ్యయనం నేడు పాఠశాలలు, కళాశాలల్లో నామోషీగా మారింది. తేనెలొలుకు తెలుగు భాషకు ఉన్న వైభవాన్ని, ప్రాభవాన్ని తెలియజేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచ భాషాసంఘం, యునెస్కోలు చేసిన అధ్యయనంలో అంత రించిపోతున్న భాషల్లో తెలుగు లేకపోవడం కొంత ఉపశమనం.

గతంలో పాలకులు ఇచ్చిన హామీలు

2003లో జీవో నెంబర్ 86ను అమలు చేస్తామన్నారు. దీని ప్రకారం..

- ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు తెలుగు తప్పని సరి అమలు.
- ఇంటర్‌లో కూడా తెలుగుభాషకు ప్రాధాన్యం.
- ప్రభుత్వ కార్యక్రమాలన్నీ తెలుగులోనే జరిగేలా చర్యలు తీసుకుంటాం.
- తెలుగు అకాడమీలను పునరుద్ధరిస్తాం.
- తెలుగుభాషా ప్రాచీన కేంద్రం నాగార్జున -విశ్వవిద్యాలయంలో నిర్మిస్తాం అందుకోసం 1000 గజాల స్థలం కేటాయిస్తాం.
- తెలుగు భాష అభివృద్ధికి కమిటీ ఏర్పాటు చేస్తాం.
- 13 జిల్లాలో ప్రైవేట్ సంస్థల వ్యాపార కార్యకలాపాల నేమ్ బోర్డులు తెలుగులేకుంటే చర్యలు తీసుకుంటాం.


గిడుగు రామ్మూర్తి (ఫైల్)

అమలులో విఫలం

జీవో నెం 86 అమలు కాలేదు

- ప్రభుత్వ పాఠశాల్లో తెలుగు మాధ్యమం తొలిగించి ఇంగ్లిష్ భాషను ప్రవేశపెట్టారు.
- ఇంటర్‌లో తెలుగు మాట్లాడే అవకాశమే లేదు
- తెలుగు అకాడమీలను పునరిద్ధరించలేదు
- ముఖ్యమంత్రి కార్యాలయంతో సహా ఇతర కార్యాలయాల నుంచి వచ్చే జీవోలు -ప్రకటనలు ఇంగ్లిష్‌లోనే ఉంటున్నాయి.
- తెలుగు భాషాభివృద్ధికి, ప్రాచీన భాషా కేంద్రం అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న రూ.వంద కోట్లు మురిగిపోతున్నాయి.
- తెలుగుభాష అభివృద్ధికి ఏర్పాటు చేసిన కమిటీ ఇంకా నివేదికలతో జాప్యం చేస్తోంది.
- ప్రభుత్వ కార్యాలయాల పేర్లు అన్నీ ఆంగ్లంలోనే ఉంటున్నాయి.

తెలుగులోనే పాలన సాగాలి



పరిపాలనా వ్యవహారాలన్నీ తెలుగులోనే నిర్వహించడం వలన పాలన ప్రజల వద్దకు చేరుతుంది. ప్రాథమిక స్థాయిలో తెలుగులో చదవడం వలన పిలలు చురుకుగా తయారు అవుతారు. రెండు ప్రభుత్వాలు తెలుగు భాష అమలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. మాతృభాష, మాతృదేశంపై అభిమానం కలిగి ఉండాలి.

ఎం.వెంకయ్య నాయుడు
ఉపరాష్ట్రపతి

భాష రాని తరం



ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం లేక పోవటం వలన భాషరాని తరం తయారవుతోంది. తెలుగు భాష మాతృభాషగా కలిగిన విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో పరాయి భాషలో చదవటం వలన వారి భవిష్యత్ అంధకారంలో పడుతోంది. ముందుచూపు లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగుమీడియం రద్దు చేసి ప్రభుత్వం పెద్ద తప్పుచేసింది. పోరాడి తెచ్చుకున్న ప్రాచీన తెలుగు పీఠం మైసూర్‌లో నడవటం అతి దారుణమైన విషయం.

డాక్టర్ గుమ్మా సాంబశివరావు,
తెలుగు శాఖాధిపతి లయోలా కళాశాల

తెలుగుతో నిండిపోవాలి



ప్రభుత్వ కార్యకలాపలన్నీ తెలుగులో సాగాలి, తెలుగుభాషాభివృద్ధికి ప్రణాళికలు కాదు, కార్యచరణ అమలు చేయాలి. అకాడమీలను పునరుద్ధరించాలి. తెలుగుభాషకు సంబంధించి అనేక చట్టాలున్నా అవి అమలుకు నోచుకోవటంలేదు. తెలుగు భాషలో వ్యవహారాలు నడపని అధికారుల మీద చర్యలు తీసుకోవాలి.

గుత్తికొండ సుబ్బారావు,
అధ్యక్షుడు, కృష్ణాజిల్లా రచయితల సంఘం

తెలుగుభాష తీయనైనది



అన్ని భాషల్లో తెలుగు అత్యంత తీయనైనది. తల్లిని ఎలా గౌరవిస్తామో మాతృభాషను కూడా అలా గౌరవించినప్పుడే భాషకు గొప్పదనం వస్తుంది. మాతృభాషపై తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు తీసుకుంటున్న చర్యలు బాగున్నాయి. అలాగే మన రాష్ట్రంలో కూడా జరగాలి. దేశభాషలందు తెలుగు లెస్స నానుడిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి.

-అజ్మీరు వీరభద్రయ్య,
ప్రముఖ కవి

పాలనా భాషగా తెలుగు



ప్రజలకు తెలిసిన భాషలోనే పాలన సాగాలి, అప్పుడే తెలుగు వెలుగుతుంది. చట్టాలు పాలన ఇతర భాషలో ఉండటం వలన ప్రభుత్వాలు చేసే చట్టాలు వారికి చేరే అవకాశం లేదు. ముఖ్యంగా తెలుగు తెలిసిన అధికారులు అవసరం. శాసన సభలోనూ, చట్టాలు తెలుగులోనే తీసుకురావాలి.

టీ శోభనాద్రి (సాహితీవేత్త)

డూండీ గణేష్ విగ్రహం వద్ద పూజలు


72 అడుగుల విగ్రహం వద్ద ఉన్న చిన్న వినాయకుడి విగ్రహానికి అభిషేకం చేస్తున్న భక్తులు

విజయవాడ కల్చరల్ : డూండీ గణేష్ సేవా సమితి జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న 72 అడుగుల వినాయక మహోత్సవాలు భక్తిగా సాగుతున్నాయి. 25 ప్రారంభమైన కార్యక్రమాలు సోమవారానికి నాలుగో రోజుకు చేరాయి. సేవా సమితి అధ్యక్షుడు గడ్డం బాల రవికుమార్ మాట్లాడుతూ సెప్టెంబరు 3వ తేదీ గణేష్ ఉత్సవాలు ముగుస్తాయని ఉదయం 10 గంటలకు విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించిన అనంతరం ఇక్కడే నిమజ్జనం చేస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు పారేపల్లి రాకేష్ పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కళా వేదికపై ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. మహిళలు భక్తిపాటలు పాడుతూ కోలాటం నిర్వహించారు, అభినయ ఆర్ట్స్ నిర్వహణలో చింతా వెంకట్ బృందం, జతిస్వరం, తిల్లానా, బ్రహ్మాంజలి,వినాయక కౌతం, వెంకటేశ్వర వైభవం నృత్యరూపకం ప్రదర్శించారు. శింగంశెట్టి పెద బ్రహ్మం మాట్లాడుతూ, వేదిక సంగీత సాహిత్యాలకు వేదికగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు ప్రశంసాపత్రాలను తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు అందించారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె నోటీసు

ఇబ్రహీంపట్నం(మైలవరం) : ఎన్టీటీపీఎస్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధమని ఎన్టీటీపీఎస్ కాంట్రాక్ట్ కార్మికులు జేఏసీ ఎన్టీటీపీఎస్ అధికారులను హెచ్చరించింది. ఈనేపథ్యంలో ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ ఎం.పద్మసుజాతకు సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. సెప్టెంబర్ 30వ తేదీ తర్వాత ఏక్షణానైనా సమ్మెకు దిగనున్నట్లు సీఈకి తెలిపారు. గతంలో విద్యుత్ సౌధాలోని ఉన్నతాధికారులకు సమ్మె నోటీసు ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఈ సందర్భంగా సమానపనికి సమాన వేతనం, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించటం, ఉద్యోగ భద్రత కల్పించటం, ప్రమాద బీమా రూ.10లక్షలు చెల్లించటం, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించటం వంటి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీఈకి అందజేశారు. వైఎస్సార్ విద్యుత్ కాంట్రాక్ట్ యూనియన్, విద్యుత్‌శక్తి కాంట్రాక్ట్, ఏపీ ఎలక్ట్రికల్ స్టాఫ్ అండ్ వర్కర్స్, ఏపీ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.


పద్మసుజాతకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

గురుకుల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

ఉయ్యూరు(పెనమలూరు) : కృష్ణా జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆరు గురుకుల పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధించే ఉపాధ్యాయులను అవుట్ సోర్సింగ్ పద్ధతిలో తీసుకునేందుకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు ఉయ్యూరు గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. విజయవాడలోని జెడ్పీ బాలుర పాఠశాలలో ఈ నెల 30, 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు వివరించారు. వివరాలకు 9908453580 నెంబరులో సంప్రదించాలని కోరారు.

మనోహరంగా మల్లాది సోదరుల గాత్ర యుగళం


గాత్రయుగళంలో పాల్గొన్న మల్లాది సోదరులు శ్రీరామ్ ప్రసాద్, మల్లాది రవికుమార్

విజయవాడ కల్చరల్ : మల్లాది సోదరులు సోమవారం నిర్వహించిన గాత్ర యుగళం కర్నాటక సంగీత వైభవాన్ని చాటింది. శ్రీసుబ్రహ్మణ్య మహతీ సంగీత సమితి నెల వారీ కార్యక్రమంలో భాగంగా దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. త్యాగరాజస్వామి, ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి వాగ్గేయకారులను కీర్తనలను వినిపించారు. వయోలిన్‌పై మావుడూరి సత్యనారాయణ శర్మ, మృదంగంపై సాయిగిరిధర్, ఘటంపై హనుమంతరావు సహకరించారు. కార్యక్రమాను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కర్నాటక సంగీత వైభవాన్ని దశ దిశలా చాటిన మహనీయులను గుర్తుంచుకోవాలన్నారు. సభకు సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నిర్వాహకులు సీవీ రావ్, సంగీత విద్వాంసులు అన్నవరపు రామస్వామి పాల్గొన్నారు.

selfie with ganesha

ఏకోదంతాయ

పర్యావరణ పరిరక్షణ కోసం 'సాక్షి' చేపట్టిన 'సెల్ఫీ విత్ గణేశా'కు పాఠకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. కాలుష్యానికి చెక్ పెట్టేందుకు మేముసైతం అంటూ ప్రతి ఒక్కరూ స్పందిస్తున్నారు. మట్టి వినాయక ప్రతిమలకే పూజలు చేస్తూ వాటితో సెల్ఫీదిగి పంపుతున్నారు. 'సాక్షి' ప్రయత్నాన్ని మెచ్చుకుంటున్నారు. ఇందులో భాగంగా వచ్చిన ఫొటోల్లో కొన్ని.

– సాక్షి, విజయవాడ

మనోహర్, గుణదల





శంకర్, గన్నవరం



వి.సురేష్‌బాబు, సూర్యారావుపేట, విజయవాడ



షణ్ముఖ, బైరవపట్నం



టి.మల్లేష్, జగ్గయ్యపే...

జి.లక్ష్మణ్, బావాజీపేట, విజయవాడ



ప్రతాప లక్ష్మీప్రసన్న, ఎస్ఎన్‌పురం



జి.లిఖిత్‌సాయి, విజయవాడ




సాయి మణికంఠ, కలిదిండి



వై.అప్పారావు, గవర్నర్‌పేట





చందు, భవానీపురం, విజయవాడ



ఎస్.కల్యాణ్, వన్‌టౌన్, విజయవాడ



కె.స్రవంతి...



వి.నిషిత, జగ్గయ్యపేట



శ్రీవాణి, పాయకాపురం



డి.అగ్నితేజ, విజయవాడ




బి.జగదీష్, ఎస్ఎన్‌పురం, విజయవాడ


...ట


కె.ఆంజనేయ, బంటుమిల్లి




పవన్‌కుమార్, కూచిపూడి


ఎ.విఠల్, న్యూ అయోధ్యనగర్


కె.సుమంత్, విద్యాధరపురం



..., తాడేపల్లి


స్వప్న, కృష్ణలంక, విజయవాడ

...మ ధీమహే


లింగారెడ్డి, గొల్లపూడి


జి.సుభాష్‌చంద్రబోస్, గన్నవరం




ఎం.దుర్గాప్రసాద్, కంకిపాడు


వి.పవన్‌కుమార్, ఉయ్యూరు


బి.మహేశ్, గుణదల

సెల్ఫీ విత్ గణేశా

మట్టి గణపతికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించి ఈ-సిటీ (గవర్నర్‌పేట, విజయవాడ) అందించే బహుమతిని గెలుచుకోండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి 9705004927కు వాట్సప్ ద్వారా పంపండి. ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. మీ చిరునామా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియజేయండి. వినాయక ఉత్సవాల అనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి రూ.2వేల గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున విలువచేసే ఐదు కన్సొలేషన్ బహుమతులు అందుకోండి.


సంతోష్‌కుమార్, గుంటుపల్లి


పి.చిన్నా, చుట్టుగుంట, విజయవాడ


వీరలక్ష్మి, ఎస్ఎన్ పురం, విజయవాడ


కె.శివసాయిరామ్, మచిలీపట్నం

Education

■"ONE SITTING" COMPLETE B.Tech, DIPLOMA, Ph.D., L.L.B., D/B Pharma, Any DEGREE, P.G., 10th, INTER in 6MONTHS. ✆ : 9014122266 [B-581145]

■**Kids Special Education :** మీ పిల్లలకు చదవటం, వ్రాయటం, లెక్కలు గుర్తుపెట్టు కోవడం, వారికి ఏకాగ్రతను నేర్పబడును. డోర్నక ల్ రోడ్, VJA-2 ✆ 95333 36419 [B-884479]

ONE SITTING

■**Inter Failed Students Study 3 Yrs** Degree in Hotel Management Practical Oriented Course. Lakhs of Jobs for Spot Admissions. ✆ 88855 47887. [B-599075]

Real Estate

■**కంచికచర్ల, జి.కొండూరు, NH-9కి, ORRకి** దగ్గరగా తారురోడ్డు ఫేసింగ్, నివాసాల మధ్య తక్కువ ధర, చ॥గ॥ 3,500/-& 4,500లకే ప్లాట్లు కలవు. నో బ్రోకర్స్. ✆ 78932 07732. [B-24]

■ **పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం** దగ్గరలో కె.యన్.రోడ్ పక్కన 2600 చ॥గ స్థలం అమ్మకమునకు కలదు సంప్ర॥ 99085 27427, 79895 46672. [P- 856154]

FLAT FOR SALE

■**SFT 3,300/లకే VJA బందర్‌రోడ్డు** దగ్గరలో తాడిగడపలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్ హౌస్, జిమ్, హోం థియేటర్, RO వాటర్, సోలార్ వాటర్ తదితర సౌకర్యాలతో 2 & 3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధం గా కలవు. ✆ 73372 43565, 94401 20033 [B-1105]

■**విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతి దగ్గరలో** 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్ లోను, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర : ✆ 99897 89749 [B-479]

■**VJA City: Thadepalli (Near** VARADHI), Near CSR Function Hall, New Deluxe 2 & 3 BHK Flats Sale : ✆ 9246747522 [B-1855]

■**SFT 2,800/లకే ఇంటర్నేషనల్** Airport (VJA) IT Park వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

■ **VIJ :** నిడమానూరు మెయిన్ రోడ్డు అతి దగ్గర లో **2B/R** ఫ్లాట్ అమ్మకానికి గలదు. స్కూటర్ పార్కింగ్ మాత్రమే. బ్యాంకు లోన్ సౌకర్యం గల దు. రేటు: 26 **Laks** సంప్ర: 9701483087 [C-617237]

HOUSE FOR SALE

■ కొండపల్లి RCM కాలనీలో డూప్లెక్స్ హౌస్ 3 బెడ్‌రూమ్స్ హోమ్ థియేటర్‌తో అమ్మకానికి గలదు. రేటు 40 లక్షలు. సంప్ర: 7569963706, 9014536633 [C-860764]

PLOT FOR SALE

■**విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 93906 65999 [B-356]

■ **నూతన రాజధాని అమరావతిలో తక్షణం** ఇండ్లు నిర్మించుకొనుటకు తక్కువ ధరలో తాడికొండ గ్రామంలో CRD Approved Plots కలవు. L.P.No. 09/GNT/2016. ఫోన్: 9652525050. [H-693842]

LEASE / RENT

■పెనమలూరు సెంటర్ లో 3000 SFT గ్రౌండ్‌ఫ్లోర్ కమర్షియల్ For LEASE or Rent. బ్యాంక్స్& సూపర్ మార్కెట్స్. సంప్ర: 9441332222 [C-860776]

SHOP FOR RENT

■**బందరు రోడ్డు, పటమట నందు ఫుల్ రన్నింగ్** కండీషన్‌లో ఉన్న బట్టల షాపు (1000 Sft) స్టాక్ & ఫర్నిచర్‌తో కలిపి అమ్మకానికి కలదు. సంప్ర: ✆ 9912813810, 9966269424. [B-599199]

BUILDING & CONSTRUCTIONS

■**కాంట్రాక్ట్ పద్ధతిలో ఇల్లు & ఇతర అన్ని రకముల** భవన నిర్మాణములు అత్యంత క్వాలిటీ మెటీరియల్‌తో అత్యంత ఆధునికముగా GF 1500/-, 1st F : 1300/-, 2nd F : 1400/- లకే చేయబడును. ✆ 89789 74468 [B-448]

Services

GOLD FINANCE



■**బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6188]

■**బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

■**బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

■**Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

ASTROLOGY



■కేరళ క్షుద్ర మాంత్రిక జ్యోతిష్యం. మీ ఎటువంటి సమస్యలకైనా 2 గం॥లలో పరిష్కారం చూపబడును. స్త్రీ, పురుష వశీకరణ 100% గ్యారంటీ. పండిత్ వామన్ భట్. 72888 01008 [V- 680253]

HEALTH CARE



ఆయుర్వేదము

■**జుట్టురాలుట, చుండ్రు, నొప్పులు, వాపులు, పైల్స్,** చర్మ, వాత సంబంధ వ్యాధులు, మూర్ఛ, స్త్రీ పురుష వ్యాధులు, ఉన్మాదం మొ॥ ఎక్కడా తగ్గని వ్యాధులకు, మూలికా, నాటు వైద్యంకై సంప్ర ✆ 99636 67848 [B-609458]

WEIGHT LOSS

■**5వారాలలో డైట్ లేకుండా 8-10 KG** ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-14277]

BEAUTY COURSE



■5,000/- రూ॥లకే 30 రకాల అంశాలతో బ్యూటీ కోర్సు నేర్పించి, శిక్షణ ఇచ్చి, పూర్తి అయిన తరువాత స్వయంగా అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం మేమే కల్పిస్తాం ✆ 79898 94579 [B-1795]

BANQUET HALL



■**Hotel Kosala:** వివాహాది మరియు ఇతర శుభకార్యములకు 5 Function / Conference Halls. 20-600 మంది వరకు కలవు. South India Shopping Mall ప్రక్కన, ఏలూరు రోడ్డు, విజయవాడ. ✆ 88855 32844, 88855 32877 [B-599106]

Wanted

■ **Elektrotech** హోం అప్లైన్స్ కంపెనీ నందు కలెక్షన్ & రికవరీ, వెరిఫికేషన్ ఎగ్జిక్యూటివ్స్ (2 వీలర్ మస్ట్), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. శాలరీ + ఎలవెన్స్, కృష్ణలంక, VJA. ✆ 98480 56575. [B-884191]

■ మైనపువత్తులు, పేపర్ ప్లేట్స్, చాక్‌పీసులు, ప్లాస్టిక్ మూతలు,దూప్‌స్టిక్స్ తక్కువపెట్టుబడితో మీ ఇంటి వద్దనే తయారుచేసుకునే వాళ్ళు కావలెను.ప్రతిరోజు సంపాదించుకునే అవకాశం. VJA ✆ 76758 63467 [B-1331]

■ ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG మంచి జీతం. సంప : Dial Institutions ✆ 94916 96811 [B-0065]

■ **ఇంట్లో ఖాళీగా వుంటూ, బయటకువెళ్ళి ఉద్యోగం** చేయలేనటువంటి గృహిణులకు మరియు యువతలకు శుభవార్త. మీ ఇంటివద్దే వుంటూ మేమిచ్చిన సిమ్‌కార్డ్‌తో మరియు మేమిచ్చిన డేటాతో ప్రతిరోజూ టెలీకాలింగ్ చేస్తూ డబ్బులు సంపాదించే అవకాశం. జీతం ఫిక్స్‌డ్. నో టార్గెట్. ✆ 70956 60878 [B-60]

■ ప్రముఖ **A.C.** వాలా కంపెనీలో వర్క్ చేయుటకు B.D.M.'s, మార్కెటింగ్ మేనేజర్స్, A.C. టెక్నీషి యన్స్, హెల్పర్స్, మరియు డ్రైవర్లు కావలెను. ఫిక్స్‌డ్ జీతం. ✆ 70956 60878 [B-59]

■ **Foton Decors** (విజయవాడ) సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన 3డి స్టూడియో మ్యాక్స్ డిజైనర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్ కావలెను. టూ వీలర్ తప్పనిసరి ✆ 93464 19999 [B-92]

■ **మీ ఇంటివద్దనే ఉంటూ రికార్డ్స్ రైటింగ్** వర్క్స్ రాస్తూ అధికంగా సంపాదించుకోండి. వారం వారం పేమెంట్స్ Qlf : 10th ఆపైన, VJA ✆ 79938 21967, 88977 64285 [B-446]

■ **మచిలీపట్టణంలో ప్రముఖ సంస్థకు రీసైక్లింగ్** ఆయిల్ ప్లాంట్స్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన ఆపరేటర్లు కావలెను. ఐటిఐ, డిప్లొమా, మరియు సూపర్‌వైజర్లు కావలెను. ✆ 92934 01999 [B-1845]

■ **Wanted Telelcaller's 2years exp,** Non-local's & Female's only. Qly : Any Degree, salary+Ins. Free Accommodation. Cont : 9515048039 [B-581150]

■ **కంప్యూటర్ + ఇంటర్‌నెట్ బాగా** తెలిసిన లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర॥ ✆ 8897411792, 9030930951. [B-609470]

■ **Wanted Managers for MNC** Company. Part / Full Time. Age : 25+, House wifes, Retired Employees also eligible. ✆ 78428 40172 [B-606]

■ **కృష్ణాజిల్లా, ముదినేపల్లి, కైకలూరు** ఏరియాలో ప్రముఖ టైల్స్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్‌లు కావలెను. వ॥ 25 టు 50లోపు ✆ 92463 25282 [B-599197]

■ **రూ. 1500/-కే డి.టి.పి., ఫొటోషాప్,** ఇంటర్‌నెట్ టైపింగ్ నేర్పించి వెంటనే ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగం ఇప్పించబడును. ✆ 96768 96788 [B-13]

■ **Fried Chicken & Burger Restaurent** నందు పనిచేయుటకు అనుభవం కలిగిన/ఫ్రెషర్స్ P/F టైమ్ బాయ్స్ కావలెను. వ : 18-28 Yrs ✆ 88861 23444, 0866-2499577 [B-411]

■ **Computer Operator Jobs for Freshers** / Females, Free Training, No Targets, Direct Placement. Qly: Inter / Degree/ Diploma Pass/Fail. ✆ 9848189218, 7386608708. [B-599181]

■ **Govt. Regd.** విజయవాడ, భారత్ కంపెనీ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 24 సం॥లోపు స్త్రీ/పు కావలెను. Q : 10th-డిగ్రీ ఆకర్షణీయమైన జీతం + రూం ఫ్రీ. ఇం : ఈ రోజు రేపు. ✆ 82976 03175 [B-434]

■ **Shop Incharge Female Inter** / Degree 18-28 Yrs. Preferably resident of Mohalrajpuram area & nearby. Details SMS only. No Calls are attended. ✆ 98481 19343 [B-1289]

■ **Wanted Lady Teachers : 6th-10th** Social & English. * ఆయాలు కావలెను. Ideal English Medium School, Ramanadham St, Kasthuribaipet, VJA ✆ 92467 78989 [B-1322]

■ **స్త్రీ/పు॥ క్లర్క్స్ రిసెప్షనిస్ట్, టెలికాలర్స్,** కంప్యూటర్ ఆపరేటర్, హార్డ్‌వేర్స్, అటెండర్, B.Tech, MBA, Degree, రిటైర్డ్ అయిన వారు సంప్ర॥ ✆ 94904 16355, 94401 57931. [B-1068]

■ **Openings in audit firm Send** Resume to gnr2012it@gmail.com Contact : 94901 79570 [B-138]

■ **IDEA Store Recruiting** Female Tele Calling Staff For Ashok Nagar, Vijayawada. Contact : 70363 73722. [NA-7236]

■ **ఇండియన్ ఆర్మీ, నేవీ, BSF, CRPF, సివిల్, రైల్వే** పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■ **వంటమాస్టర్లు కావలెను. అనంతపురం నగరంలో ప్రముఖ** హోటల్ నందు పనిచేయడానికి మంచి అనుభవము కల్గిన వంట మాస్టర్లు (టిఫెన్, భోజనము), వర్కర్లు కావలెను. వసతి సౌకర్యము కల్పించబడును. సెల్ : 9441143515. [A-1022]

■ **పాలకొల్లులో పాండురంగా మెగా ఐస్** పార్లర్ నందు పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం రూమ్ + భోజనం + టిఫిన్ ఉచితం సెల్ : 9346621376. [P-872740]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విద్యార్థులకు ఆటల పోటీలు

విజయవాడ సెంట్రల్ : నగరపాలక సంస్థ పాఠశాలల్లోని విద్యార్థులకు త్వరలో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ జాస్తి సాంబశివరావు తెలిపారు. డీఆర్ఆర్ స్టేడియంలో సోమవారం విద్య, క్రీడల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. బాలుర విభాగంలో వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్(100 మీటర్లు, 400 మీటర్లు, లాంగ్‌జంప్, షార్ట్‌పుట్) యోగా పోటీలను జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించనున్నామన్నారు. అలాగే బాలికల విభాగంలో త్రోబాల్, టెన్నీకాయిట్, కబడ్డీ, లాంగ్‌జంప్.. బాలుర, బాలికల విభాగాల్లో వ్యాస రచన, డ్రాయింగ్, వక్తృత్వ, గ్రూప్ డ్యాన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రైమరీ స్థాయి విద్యార్థులకు కూడా పలు పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఒకటి నుంచి మూడు తరగతుల విద్యార్థులకు 50 మీటర్ల పరుగు పందెం, కప్పగంతులు, లెమన్ స్పూన్, నీడిల్ అండ్ త్రెడ్, 4, 5 తరగతులు విద్యార్థులకు, సెక్రెస్, 3లెగ్డ్ రేస్, నీడిల్ అండ్ త్రెడ్ పోటీలున్నాయని ఆయన చెప్పారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నవంబర్ 14న బాలల దినోత్సవం రోజున బహుమతుల ప్రదానం చేస్తామన్నారు. స్పోర్ట్స్ అధికారి శేఖర్, డీవైఈవో కె.దుర్గాప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిర్మాణాల్లో నాణ్యతకు పెద్దపీట

విజయవాడ సెంట్రల్ : నగరపాలక సంస్థ కార్యాలయంలో నూతనంగా నిర్మిస్తున్న జీ-ప్లస్ 9 భవన నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు క్వాలిటీ కంట్రోల్ థర్డ్ పార్టీ నిపుణుల్ని ఏర్పాటు చేయాల్సిందిగా మేయర్ కోనేరు శ్రీధర్ సూచించారు. సోమవారం తన చాంబర్లో ఇంజినీరింగ్, క్వాలిటీ కంట్రోల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల శ్లాబ్‌లు వేయడంలో జాప్యం జరుగుతోందన్నారు. ఈ సమస్య రాకుండా క్వాలిటీ కంట్రోల్ నుంచి ప్రత్యేకంగా ఒకరిని ఈ పనులకు కేటాయించాలన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు పని వివరాలను తనకు తెలియజేయాలన్నారు. చీఫ్ ఇంజినీర్ ఆర్.అంకయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ పి.ఆదిశేషు, ఈఈ ఐజక్ ప్రభాకర్, క్వాలిటీ కంట్రోల్ నిపుణులు పాండురంగారావు, రమేష్ పాల్గొన్నారు.

రైల్వే సిగ్నల్ అండ్ టెలికాం విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఒక ఉద్యోగిని నివసించేందుకు క్వార్టర్ కోసం దరఖాస్తు చేసుకున్న ఫైల్ పర్సనల్ డిపార్టుకు వెళ్లింది. ఆమెకు క్వార్టర్ కేటాయించడానికి రూ.6 వేల లంచం ముట్టజెప్పాల్సి వచ్చింది.

పర్సనల్ డిపార్టుమెంట్‌లోనే పని చేసే ఒక దివ్యాంగురాలు విజయవాడ నుంచి మరో చోటకు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. ఆమెను రిలీవ్ చేయడానికి ఓ ఉన్నతాధికారి పట్టుచీర బహుమతిగా పుచ్చుకున్నారు.

రైల్వే ఉద్యోగి అనారోగ్యానికి గురై, అప్పటి వరకు చూసిన విధులను నిర్వహించలేకపోయారు. దీంతో ఆ ఉద్యోగికి వేరే విధులు కేటాయించి, అలాగే అప్పటి వరకు జీతం ఇవ్వాలి. అయితే లంచం అందకపోవడంతో పర్సనల్ డిపార్టుమెంట్ అధికారులు ఆ ఉద్యోగికి జీతం మంజూరు చేయకుండా ఐదారు నెలలు కార్యాలయం చుట్టూ తిప్పుకున్నారు.

రైల్వేలో పర్సనల్ అవినీతి

- ప్రతి పనికీ ఒక రేటు
- ముడుపులు ఇవ్వకపోతే ఫైళ్లు పెండింగ్‌లోనే..
- గుమాస్తా నుంచి అధికారి వరకు చేతులు తడపాల్సిందే..
- సిటిజన్ చార్టర్ ఏర్పాటు చేయాలని సిబ్బంది వేడుకోలు

సాక్షి, విజయవాడ :

విజయవాడ రైల్వే డివిజన్ పర్సనల్ విభాగంలో అవినీతి రాజ్యమేలుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడ పనిచేసే గుమాస్తా నుంచి అధికారి వరకు ప్రతిపనికీ ఒక రేటు ఫిక్స్ చేసి మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైల్వే డీఆర్ఎం కార్యాలయం ఆవరణలో ఉన్న పర్సనల్ విభాగంలో పనులు చేయించుకోవాలంటే కాళ్లు అరిగేలాగా తిరగాలి, లేదా ఆ విభాగంలో సంబంధిత ఉద్యోగులు అడిగే లంచాలు ఇవ్వక తప్పడంలేదని సిబ్బంది ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

పనేదైనా లంచం మామూలే

పర్సనల్ డిపార్టుమెంట్‌లో ఏ పనిచేయించుకోవాలన్నా సంబంధిత ఉద్యోగులు నిర్ణయించిన రేటు చెల్లించాల్సిందేనని సమాచారం. వచ్చే డబ్బును బట్టి 10 నుంచి 20 శాతం ముడుపులుగా చెల్లించాల్సి ఉంటుందని ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఉద్యోగి కుటుంబానికి సెటిల్‌మెంట్ డబ్బు వస్తే వారి వద్ద రూ.లక్షల్లో గుంజుతున్నట్లు సమాచారం. ఉద్యోగ విరమణచేసే సిబ్బందికి ఎరన్ లీవ్(ఈఎల్స్) కింద పది నెలల జీతం చెల్లిస్తారు. ఆ బిల్లులు వస్తే పర్సనల్ డిపార్టుమెంట్ ఉద్యోగుల పంట పండినట్లే. ఒక ఫైల్ కదలాలంటే జూనియర్ క్లర్క్, సీనియర్ క్లర్క్, సూపరింటెండెంట్, చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు ముఖ్య అధికారికి కూడా ముడుపులు ఇవ్వాలని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. కనీసం రూ.లక్ష ముట్టజెప్పాల్సిందేనని పేర్కొంటున్నారు. కొంతమంది లంచానికి బదులు పార్టీలు ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తారని, ఒక అధికారి పట్టుచీరలు, వెండి సామగ్రిని బహుమతులుగా తీసుకుంటురని పేర్కొన్నారు. పర్సనల్ డిపార్టుమెంట్‌లో అధికారుల్లో కొందరు ఇతర డివిజన్లకు బదిలీ కాకుండా దీర్ఘకాలంగా తిష్టవేసుకుని కూర్చున్నారని సమాచారం.



డీఆర్ఎం కార్యాలయ ఆవరణలోని పర్సనల్ డిపార్టుమెంట్ విభాగం

సిటిజన్ చార్టర్ ఏర్పాటు అవసరం

తమ బిల్లులు, పనుల కోసం పర్సనల్ విభాగం సిబ్బంది చుట్టూ తిరగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైల్వే ఉద్యోగులు కోరుతున్నారు. ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, దరఖాస్తు ఇచ్చిన తేదీ, ఎన్ని రోజుల్లో పరిష్కరిస్తారో తెలిపేలా సిటిజన్ చార్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

అన్ని విభాగాల బిల్లులూ అక్కడికే....

డివిజన్ పరిధిలోని ఎలక్ట్రికల్, మెకానికల్, రన్నింగ్, డిజిల్ మెకానికల్, ఇంజినీరింగ్, సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్స్ తదితర అన్ని విభాగాల్లో కలిపి 18 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. వారు ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఉద్యోగ విరమణ చేసే వరకూ పర్సనల్ డిపార్టుమెంట్‌తో పని ఉంటుంది. సిబ్బందికి జాయినింగ్ ఆర్డర్, పదోన్నతి ఉత్తర్వులు, రిటైర్‌మెంట్లు సెటిల్‌మెంట్లు, అలవెన్సులు, జాతీయ సెలవుదినాల వేతనం, పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్స్, పీఎఫ్‌పై రుణాలు తదితర బిల్లులన్నీ పర్సనల్ విభాగంలోనే మంజూరు కావాలి. ఇక ఉద్యోగి చనిపోతే వారి కుటుంబ సభ్యులకు సెటిల్‌మెంట్ డబ్బు రూ.లక్షల్లో వస్తోంది. అలాగే కుటుంబంలోకి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. ఈ పనులు కూడా పర్సనల్ డిపార్టుమెంట్‌లోనే జరగాలి.

నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తా

నేను రెండు నెలల క్రితమే విధుల్లో చేరాను. సిబ్బందికి సమస్యలు ఉంటే వాటిని నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తా. మామూళ్లు డిమాండ్ చేసినట్లు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసినా కఠిన చర్యలు తీసుకుంటాం. నేను, డీఆర్ఎం కలిసి ఈ రెండునెలల్లో 130 కారుణ్య నియామకాలు, 68 రిటైర్‌మెంట్, చనిపోయిన వారి బంధువుల ఫైళ్లు క్లియర్ చేశాం. ఇతర ప్రాంతాల వారు కార్యాలయం చుట్టూ తిరగకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఒక పోర్టల్‌ను ఏర్పాటు చేయబోతున్నాం.

– పి.నేహమయ్య సీనియర్ డీపీఓ

జెడ్పీ సీఈఓగా శ్రీదేవి బాధ్యతల స్వీకరణ


సీఈవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీదేవి

చిలకలపూడి (మచిలీపట్నం) : జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ)గా కె.శ్రీదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ సీఈఓగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎన్.వి.వి.సత్యనారాయణ బాధ్యతలు నిర్వర్తించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఈఓ శ్రీదేవి 'సాక్షి'తో మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఆస్తుల పరిరక్షణకు చైర్‌పర్సన్ గద్దె అనూరాధ సహకారంతో చర్యలు తీసుకుంటానని తెలిపారు. జిల్లాపై పాలనాపరంగా అవగాహన కల్పించుకుని కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు బాధ్యతలు నిర్వహిస్తానని పేర్కొన్నారు.

3,500 టిక్కీల మిర్చి కొనుగోలు

నందిగామ : స్థానిక ఏఎంసీ ఆవరణలో మిర్చి కొనుగోళ్లు సోమవారం కూడా కొనసాగాయి. పలు గ్రామాల రైతులు సుమారు 5 వేలకు పైగా టిక్కీలను తీసుకురాగా 3,500 టిక్కీలను వ్యాపారులు కొనుగోలు చేశారు. అత్యధిక ధర రూ.8,200, అత్యల్ప ధర రూ.3,550 చొప్పున పలికాయి. 70 మంది రైతులు మిర్చి తీసుకురాగా 55 మందికి చెందిన మిర్చిని వ్యాపారులు కొన్నారు. 14 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

ఈఈఎస్ఎల్‌తో వీఆర్ సిద్ధార్థ కళాశాల ఒప్పందం


కేంద్రరంగ సంస్థ ఈఈఎస్ఎల్‌తో ఒప్పందం చేసుకున్న సిద్ధార్థ యాజమాన్యం

పెనమలూరు : సమష్టిగా కార్యకలాపాలు నిర్వహించేలా మండలంలోని కానూరులో ఉన్న వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ సోమవారం కేంద్రప్రభుత్వ రంగ సంస్థ ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్)తో అవగహన కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కాలేజీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈఈఎస్ఎల్ డెప్యూటీ జనరల్ మేనేజర్ శశికాంత్ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీతో తాము ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. కాలేజీలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో చదువుతున్న విద్యార్థులకు సాకేతిక పరిజ్ఞానం, శిక్షణ, వర్కుషాపులు, అవగహన సదస్సులు నిర్వహించి, వారు ఉద్యోగాలు పొందటానికి సహకారం అందిస్తామన్నారు. ఈ ఒప్పందంతో సమష్టిగా సాంకేతిక కార్యకలాపాలు నిర్వహించొచ్చని పేర్కొన్నారు. ప్రత్యేక శిక్షణలో భాగంగా విద్యార్థులను ఎంపిక చేసి వారి పరిశోధనలకు అయ్యే ఖర్చును తామే భరిస్తామని తెలిపారు.

ఏపీలో రూ.600 కోట్లతో ప్రణాళిక

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.600 కోట్లతో ఎల్ఈడీ పరికరాలు వినియోగంలోకి తీసుకు రావటానికి చర్యలు చేపట్టామని శశికాంత్ తెలిపారు. కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలు, పంచాయతీల్లో వీధి దీపాలుగా ఎల్ఈడీ బల్బులనే వాడేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రాజెక్టు వల్ల స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. కాలేజీ కన్వీనర్ మలినేని రాజయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వి.రత్నప్రసాద్, ఈఈ ఈ విభాగాధిపతి డాక్టర్ పి.వి.ఆర్.ఎల్.నరసింహం, కోఆర్డినేటర్ సిహెచ్.ఫణికుమార్, డాక్టర్ ఎం.ఎస్.కె.రాయులు, డాక్టర్ రమాదేవి పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు సాఫ్ట్‌వేర్‌లో ఉచిత శిక్షణ

విజయవాడ రూరల్ (గన్నవరం) : కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో ఉచిత శిక్షణతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ట్రైలాజిక్ సాఫ్ట్ సొల్యూషన్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఐటీ రంగంలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, వెబ్ డెవలపర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తామని, ఆ సమయంలో భోజనం, వసతి ఉచితంగా కల్పిస్తామని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం బెంగళూరు, హైదారాబాద్, చెన్నై, పూణే ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వివరించారు. ఎంపికైన అభ్యర్థులకు నున్న గ్రామంలోని వికాస్ కాలేజీ ఆవరణలో శిక్షణ ఇస్తామని తెలిపారు. సర్టిఫైడ్ ట్రైనర్లతో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఇంజినీరింగ్, ఎంసీఏ చేసిన 30 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని సూచించారు. ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 87120 20303, 87120 10404 సెల్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నాణ్యమైన విద్యతోనే అభివృద్ధి

ఏపీ ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షురాలు వల్లీకుమారి


ప్రసంగిస్తున్న వల్లీకుమారి

కానూరు (పెనమలూరు) : నాణ్యమైన విద్య అందించగలిగితే మేధోసంపదను దేశంలోనే ఉంచగలమని ఏపీ ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షురాలు డాక్టర్ వి.వల్లీకుమారి అన్నారు. కానూరు పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'కంప్యూటర్ విజన్, ఇన్ఫర్‌మేషన్ థియరీ'పై అధ్యాపకులకు ఐదురోజులు నిర్వహించే శిక్షణను ఆమె సోమవారం ప్రారంభించి ప్రసంగించారు. విద్యార్థులు రూ.40 లక్షలు ఖర్చు చేసి విదేశాల్లో వ్యయప్రాయాసలతో చదవడం వల్ల దేశం మేధో సంపత్తిని కోల్పోతోందని వివరించారు. నాణ్యమైన విద్యాబోధన ద్వారా ఈ సమస్యను అధిగమించొచ్చన్నారు. అధ్యాపకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి పెట్టి విద్యార్థులతో పరిశోధనలు చేయించి ఫలితాలు సాధిస్తే మంచి గుర్తింపు వస్తుందని వివరించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండపల్లి శివాజీబాబు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ సురేష్‌చంద్రసత్‌పతి, వివిధ కాలేజీల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ

భవానీపురం (విజయవాడ పశ్చిమం) : ఆర్మీలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భాగంగా కృష్ణాజిల్లా స్థానికతగల (ఆధార్ చిరునామా) యువకులకు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో 30 రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని జిల్లా సైనిక సంక్షేమ అధికారి వై.యుగంధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణానంతరం ఎంపికయిన అభ్యర్థులకు అక్టోబర్ 6 నుంచి 17వ తేదీ వరకు విజయనగరంలోని రాజీవ్‌గాంధీ క్రీడా మైదానంలో కల్నల్, డైరెక్టర్ రిక్రూట్‌మెంట్, ఆర్మీ నియామక కార్యాలయం(విశాఖపట్నం) ఆధ్వర్యంలో ఉద్యోగ నియామక ఎంపిక నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ శిక్షణ, యువకుల ఎంపిక ప్రక్రియ విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియం, మచిలీపట్నంలోని నేషనల్ కాలేజీ, గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియం, నూజివీడులోని మండల పరిషత్ ఆఫీస్ ప్రాంగణంలో సెప్టెంబర్ ఒకటో తేదీ ఉదయం 7గంటల నుంచి జరుగుతాయని వివరించారు. అవివాహిత అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. పచ్చబొట్టు ఉన్నవారు అనర్హులని స్పష్టంచేశారు. మరిన్ని వివరాలకు కార్యాలయ ఫోన్ నంబర్లు 0891–2754680, 0866–2452722లో సంప్రదించాలని సూచించారు. సోల్జర్ టెక్నికల్ (ఏవియేషన్, ఎమినేషన్ ఎక్జామినర్), సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్, సోల్జర్ ట్రేడ్స్‌మెన్(ఆల్ ఆర్మీ), సోల్జర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్ విభాగాల్లో ఉద్యోగాల భర్తీ జరుగుతుందని వివరించారు.

Portal Updates:
www.sakshieducation.com
- 264 Assistant & Assistant Manager Posts at LIC HFL
- IBPS RRBs Officers & Assistants Online Practice Tests
- AU: B.Sc. II Semester (CBCS) May 2017 Exam Results

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

సాక్షి
కృష్ణాజిల్లా | మంగళవారం | ఆగస్టు | 29 | 2017

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజిక్స్
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
    1) ఎరుపు 2) నలుపు
    3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
    1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
    2) విద్యుద్విశ్లేణకు (Electrolysis)
    3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
    4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
    1) క్రిట్రాన్ 2) MOSFET
    3) ఘనస్థితి రిలే 4) సొలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
    1) సిలికాన్ 2) కార్బన్
    3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
    1) ఇనుము 2) కార్బన్
    3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
    1) అతినీలలోహిత కిరణాలు
    2) మైక్రో తరంగాలు
    3) పరారుణ వికిరణం
    4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
    1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
    3) పాలి వినైల్ క్లోరైడ్
    4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
    1) పొటాషియం క్లోరైడ్
    2) సెల్యూలోజ్ నైట్రేట్
    3) పొటాషియం నైట్రేట్
    4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
    1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
    2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
    3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
    4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
    1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
    1) బెర్నౌలీ సిద్ధాతం
    2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
    3) పాస్కల్ సూత్రం
    4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
    1) మైక్రో తరంగాలు
    2) పరారుణ తరంగాలు
    3) శబ్ద తరంగాలు
    4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
    1) అనునాద శబ్దం
    2) సంపోషక వ్యతికరణం
    3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
    4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
    1) ఎరుపు 2) తెలుపు
    3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
    1) అనుదైర్ఘ్య తరంగాలు
    2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
    4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్, జిహెచ్ఎస్, నందికొట్కూరు

పదో తరగతి
మ్యాథమెటిక్స్ (ఇం.మీ.)
ప్రత్యేకం

Real Numbers

Euclid's Divisadfion Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \le r \le b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3

Since $o \le r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$
$= (9p^2 + 12p + 3) + 1$
$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as

$x = p_1p_2...p_n$, where $p_1, p_2,... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le ... \le p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$
$= 2^2 \times 3^1 \times 13^1$
$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$
$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$
ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*


Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$
If n = 2, then $6^n = 6^2 = 36$
If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.
$z = 5 \times 7 = 35$
$y = 2 \times z = 2 \times 35 = 70$
$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c

కేజ్, పెన్ కల్చర్‌పై మత్స్యకారులకు శిక్షణ



కేజ్, పెన్ కల్చర్‌పై అవగాహన కల్పిస్తున్న మత్స్యశాఖ అధికారులు

భవానీఐలాండ్ (తాడేపల్లి రూరల్) : పోలకంపాడు ఫిషర్‌మెన్ సొసైటీ, శ్రీకనకదుర్గ మత్స్యకార మహిళా సభ్యులకు గుంటూరు జిల్లా మత్స్య శాఖ అధికారులు సోమవారం ప్రకాశంబ్యారేజ్ రిజర్వాయర్‌లో కేజ్ కల్చర్, పెన్ కల్చర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ ఏడీ గాలి దేవుడు మాట్లాడుతూ పోలకంపాడులో ఉన్న రెండు మత్స్యకార సొసైటీల నుంచి 50 మందిని ఎంపిక చేసి రిజర్వాయర్‌లో కేజ్, పెన్ కల్చర్‌లో చేపపిల్లలను ఎలా పెంచాలి, వాటి పోషణ ఎలా చూడాలి అనే విషయాలపై రెండు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ఇచ్చేందుకు కాకినాడ నుంచి శిక్షణోపాధ్యాయులు మాధవీలత వచ్చారని చెప్పారు. కేజ్ కల్చర్‌లో చేపల పెంపకం ఉపయోగాలను వారికి తెలియజేయడంతో పాటు, ఏపీ టూరిజంతో ఒప్పందం చేసుకొని ఆక్వేరియంకు సంబంధించిన చేపల పెంపకం కూడా త్వరలోనే చేయనున్నామని వివరించారు. ఎఫ్‌బీవో బాలకృష్ణ, అసిస్టెంట్ ఫీల్డ్ ఆఫీసర్ జాన్‌ఉల్కాన్, పోలకంపాడు ఫిషర్‌మెన్ సొసైటీ అధ్యక్షుడు సైకం వెంకటనారాయణ, దుర్గారావు, శ్రీనివాసరావు, రామారావు, గోవిందు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

టుబాకో బోర్డు కార్యదర్శిగా శ్రీధర్‌బాబు!

సాక్షి, అమరావతి బ్యూరో: టుబాకో బోర్డు కార్యదర్శిగా అద్దంకి శ్రీధర్ బాబును నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈయన ఉత్తరప్రదేశ్ ఐఏఎస్ కేడర్‌కు చెందిన అధికారి. గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తి. బీటెక్ విద్యాభ్యాసం వడ్లమూడి విజ్ఞాన్ కాలేజీలో చదివినట్లు తెలిసింది. త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం

భవనంపై నుంచి పడి కార్మికుడి మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న మంగళగిరి రూరల్ ఎస్సై వాసు తదితరులు

కాజ (తాడేపల్లి రూరల్) : మంగళగిరి మండల పరిధిలో కాజ గ్రామంలో బహుళ అంతస్తు పైనుంచి వలస కూలీ కిందపడి మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. మంగళగిరి రూరల్ ఎస్సై వాసు కథనం ప్రకారం... శ్రీకాకుళం జిల్లాకు చెందిన టి.పాపారావు (30) తాపీ పని చేసేందుకు ఇక్కడకు వచ్చాడు. ఈ క్రమంలో ఉదయం నిద్రలేచి కిందకు వస్తుండగా మెట్లమీద కాకుండా బిల్డింగ్ అంచున కాలు వేయడంతో 5వ ఫ్లోర్ లోంచి కిందపడ్డాడు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్య



మంగళం పృథ్వీ (ఫైల్)

ఆర్‌ఎంఎస్‌కాలనీ (తాడేపల్లి రూరల్) : తాడేపల్లి పట్టణ పరిధిలోని ఆర్‌ఎంఎస్ కాలనీలో నివాసం ఉండే విద్యార్థి కాలేజీకి రాలేదని ఇంటికి ఫోన్ చేశారన్న నెపంతో శనివారం గుంటూరు, విజయవాడ రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం... పాలిటెక్నిక్ చదువుతున్న మంగళం పృథ్వీ కొంతకాలంగా కళాశాలకు వెళ్లడంలేదు. దీంతో కాలేజీ యాజమాన్యం పృథ్వీ తాతయ్యకు ఫోన్ చేసి కళాశాలకు రావడంలేదని తెలిపారు. ఈ విషయం స్నేహితుల ద్వారా తెలుసుకున్న పృథ్వీ ఇంటికి వెళ్లకుండా రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మనవడు కనిపించడం లేదని తాత సాంబశివరావు తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. శనివారం రైల్వేట్రాక్‌పై చనిపోయిన విద్యార్థి ఫొటో, సాంబశివరావు ఇచ్చిన ఫొటో పరిశీలించారు. మృతుడు పృథ్వీగా నిర్ధారించి రైల్వే పోలీసులను కలవాలని సూచించారు. గుంటూరు రైల్వే సీఐ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

- రూ.3,600 కోట్లతో 16 సబ్‌స్టేషన్లు
- ట్రాన్స్‌కో ప్రణాళిక
- లింగాయపాలెం సబ్ స్టేషన్‌కు త్వరలో టెండర్లు



అమరావతిలో జీఐ సబ్‌స్టేషన్లు

సాక్షి, అమరావతిబ్యూరో : అమరావతిలో విద్యుత్తు మౌలిక వసతుల కల్పన దిశగా ట్రాన్స్‌కో కార్యాచరణకు ఉపక్రమించింది. మొదటగా విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మించనుంది. ఆధునిక పరిజ్ఞానంతో కూడిన జీఐ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి సీఆర్‌డీఏ ఆమోదించింది. దాంతో 16.90 చ.కి.మీ పరిధిలోని అమరావతిలో 16 జీఐ సబ్‌స్టేషన్లు నిర్మించాలని ట్రాన్స్‌కో ప్రణాళిక రూపొందించింది. దాదాపు రూ.3, 600 కోట్ల వ్యయంతో దశలవారీగా విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మించాలన్నది ట్రాన్స్‌కో ఉద్దేశం.

16 జీఐ సబ్‌స్టేషన్లు

రాజధానిలో గ్యాస్ ఇన్సులేటెడ్ (జీఐ) సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ట్రాన్స్‌కో సమాయత్తమవుతోంది. సాధారణ సబ్‌స్టేషన్‌కు ఎక్కువ భూమి అవసరం. కానీ జీఐ సబ్‌స్టేషన్లను తక్కువ స్థలంలోనే నిర్మించవచ్చును. ప్రస్తుతం రాజధానిలో భూమి ధర చాలా ఎక్కువగా ఉన్నందున సాధారణ సబ్‌స్టేషన్ల కంటే కూడా జీఐ సబ్‌స్టేషన్ల నిర్మాణానికే ప్రభుత్వం మొగ్గ చూపింది. ఇవి ఇన్‌డోర్ సబ్‌స్టేషన్లు అయినందు వల్ల నిర్వహణ వ్యయం తక్కువగా ఉంటుంది. ఇటీవల విజయవాడ మొగల్రాజపురంలో జీఐ సబ్‌స్టేషన్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. అదే తరహాలో దాంతో అమరావతిలో జీఐ సబ్‌స్టేషన్లనే నిర్మించాలని సీఆర్‌డీఏ ప్రతిపాదించింది. ఆ మేరకు రాజధాని అవసరాలకు 16 జీఐ సబ్‌స్టేషన్లు అవసరమని ట్రాన్స్‌కో నిర్ణయిచింది. వాటిలో 220 కేవీ సబ్‌స్టేషన్లు 10 ఉంటాయి. ఒక్కో 220 కేవీ సబ్‌స్టేషన్‌కు రూ.180 కోట్లు వ్యయమవుతుంది.

440 కేవీ సబ్‌స్టేషన్లు 6 నిర్మిస్తారు. ఒక్కో 440 కేవీ సబ్‌స్టేషన్‌కు రూ.300కోట్లు వ్యయమవుతుంది. మొత్తం మీద 16 జీఐ సబ్‌స్టేషన్లను రూ.3,600 కోట్ల అంచనా వ్యయంలో ప్రణాళికను ట్రాన్స్‌కో సీఆర్‌డీఏకు సమర్పించింది.

త్వరలో 'లింగాయపాలెం' టెండర్లు

అమరావతిలో 16 జీఐ సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని దశలవారీగా చేపట్టాలన్నది సీఆర్‌డీఏ నిర్ణయించింది. అందుకే మొదటగా 8 జీఐ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి పచ్చజెండా ఊపింది. అమరావతిలో 8 చోట్ల రెండేసి ఎకరాల చొప్పున గుర్తించింది. దాంతో ట్రాన్స్‌కో కార్యాచరణకు ఉపక్రమించింది. మొదట జీఐ సబ్‌స్టేషన్‌ను లింగాయపాలెంలో నిర్మించాలని నిర్ణయించింది. అందుకోసం సీఆర్‌డీఏ రెండు ఎకరాల భూమిని కూడా కేటాయించింది. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ఈ 220 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ట్రాన్స్‌కో కార్యాచరణకు ఉపక్రమించింది. వచ్చే నెలలో టెండర్లు పిలవనుంది. ఆరు నెలల్లో లింగాయపాలెం సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నది ట్రాన్స్‌కో ఉద్దేశం. ఎందుకంటే అమరావతిలో పరిపాలనా నగరం నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయి. నిర్మాణ పనులను విద్యుత్తు అవసరాలను తీర్చాల్సి ఉంటుంది. అనంతరం పరిపాలనా నగరం నిర్మిస్తున్న పరిధిలోనే మరో రెండు జీఐ సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని చేపట్టాలని యోచిస్తోంది. అందుకు మరో ఏడాది పడుతుందని భావిస్తోంది. నిధుల సమస్య లేకపోతే ఈ మూడు సబ్‌స్టేషన్లను ఏడాదిన్నరలో పూర్తి చేస్తామని ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు చెబుతున్నారు.

సత్తా చాటిన గుంటూరు జిల్లా గిత్తలు

ప్రత్తిపాడు :

ప్రత్తిపాడులో ఒంగోలు గిత్తల బండలాగుడు పోటీలు ఉత్కంఠ భరితంగా జరుగుతున్నాయి. మూడు రోజులుగా స్థానిక కాకాని వెంకట్రామయ్య క్రీడాప్రాంగణంలో నందమూరి తారక రామారావు మెమోరియల్ ఒంగోలు జాతి గిత్తల రాష్ట్రస్థాయి బండలాగుడు ప్రదర్శన పోటీలు జరుగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా సోమవారం సబ్ జూనియర్స్ విభాగంలో పోటీలు జరిగాయి.

- వ్యవసాయ విభాగం, సబ్ జూనియర్స్ విభాగాల్లో కేశానుపల్లి గిత్తల ప్రతిభ
- ఉత్కంఠ భరితంగా సాగుతున్న పోటీలు

గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల నుంచి వచ్చిన ఎనిమిది ఎడ్లజతలు పోటీల్లో పాల్గొన్నాయి. విజేతల వివరాలను కమిటీ సభ్యులు ప్రకటించారు.

సబ్ జూనియర్స్ విభాగంలో సత్తా చాటిన కేశానుపల్లి గిత్తలు..

సబ్‌జూనియర్స్ పోటీల్లో కేశానుపల్లి గిత్తలు సత్తా చాటాయి. గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం కేశానుపల్లికి చెందిన నెల్లూరి రామకోటయ్య గిత్తలు 3,749 అడుగుల లాగి ప్రథమ స్థానం, కృష్ణాజిల్లా పెనమలూరుకు చెందిన కోయ జగన్‌మోహన్‌రావు గిత్తలు 3,474 అడుగుల లాగి ద్వితీయ స్థానం, కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కానూరుకి చెందిన డీవీఆర్



సబ్‌జూనియర్స్ పోటీల్లో సోమవారం బండలాగుతున్న గిత్తలు

మెమోరియల్ దేవభక్తుని సుబ్బారావు గిత్తలు 3,435 అడుగులు లాగి తృతీయ స్థానం, కృష్ణాజిల్లా ముమ్వా గ్రామానికి చెందిన మండల చేతన్ గిత్తలు 3,187 అడుగులు లాగి నాల్గో స్థానం, కృష్ణాజిల్లా గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామానికి చెందిన చిలకపాటి రాజీవ్ గిత్తలు 3,000 అడుగులు లాగి ఐదో స్థానం కైవసం చేసుకున్నాయి.

వ్యవసాయ విభాగంలో..

ఆదివారం జరిగిన వ్యవసాయ విభాగంలో విజేతలుగా నిలిచిన వారి వివరాలను కమిటీ సభ్యులు సోమవారం రాత్రి ప్రకటించారు. గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం కేశానుపల్లి గ్రామానికి చెందిన నెల్లూరి రామకోటయ్య గిత్తలు 4,200 అడుగులు లాగి ప్రథమ స్థానం, కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కానూరు గ్రామానికి చెందిన దేవభక్తుని సుబ్బారావు గిత్తలు 3,955.5 అడుగులు లాగి ద్వితీయ స్థానం, ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం ఉప్పుమంగళూరు గ్రామానికి చెందిన తనుబోతు రవిశంకర్‌రెడ్డి గిత్తలు 3,865 అడుగులు లాగి తృతీయ స్థానం, గుంటూరు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన మోటమర్రి జక్రియ్య గిత్తలు 3,675 అడుగులు లాగి నాల్గో స్థానం, గుంటూరు జిల్లా పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామానికి చెందిన కొండమడుగుల హర్షవర్ధన్ గిత్తలు 3,673 అడుగులు లాగి ఐదో స్థానం కైవసం చేసుకున్నాయి. విజేతలకు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా సూరపనేని రాధాకృష్ణ వ్యవహరించారు.


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్యైర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

తెలుసా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e


నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



ఆశయం మంచిదే...
ఆచరణ ఏదీ..?



పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు



గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమాక జెడ్పీ హైస్కూలు

ప్రభుత్వ పాఠశాలల్లో పనితీరు మెరుగుపరచడానికి ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల యాజమాన్య కమిటీలను ఏర్పాటుచేసింది. ఈ కమిటీలు ప్రతి నెలా క్రమం తప్పకుండా సమావేశమై పాఠశాల పనితీరుపై చర్చించి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు, పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవలసి ఉంది. పాఠశాలల కమిటీలు అయితే ఏర్పాటయ్యాయి. కొందరు ఔత్సాహిక తల్లిదండ్రులకు పదవులు దక్కాయి. పదవులు తీసుకున్నవారు సంబరాలు చేసుకోవడమే తప్ప పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడా కానరావడం లేదు.

- పాఠశాల కమిటీలు ప్రశ్నార్థకం
- ప్రభుత్వ స్కూళ్లలో లోపిస్తున్న జవాబుదారీతనం
- నామమాత్రంగా ఎస్ఎంసీ కమిటీలు

తాడేపల్లి రూరల్ : పాఠశాల యాజమాన్య కమిటీలు ఉనికిని కోల్పోతున్నాయి. ప్రజల భాగస్వామ్యంతో, సమష్టి కృషితో పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు పాఠశాల యాజమాన్య కమిటీలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. అభివృద్ధిలో విద్యార్థుల తల్లితండ్రులను భాగస్వాములను చేస్తూ కమిటీలను ఎంపిక చేశారు. కమిటీలను సమన్వయం చేసుకుంటూ సర్వశిక్ష అభియాన్ ద్వారా ఆయా పాఠశాలల అభివృద్ధికి కృషిచేయాల్సి ఉంది. పాఠశాల పనితీరు, విద్యాభివృద్ధి తదితర అంశాలకు సంబంధించి తరచూ ఆయా పాఠశాలలను కమిటీలు తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది. క్షేత్రస్థాయిలో ఇందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి.

గుంటూరు జిల్లాలో మొత్తం పాఠశాలలు 4,300 ఉండగా, అందులో 3,250 ప్రాథమిక, 1050 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. కృష్ణాజిల్లాలో 4,120 పాఠశాలలు ఉండగా, 3030 ప్రాథమిక పాఠశాలలు, 1090 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. రెండు జిల్లాల్లో మొత్తం 18లక్షల 75 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారందరి భవిష్యత్తు ఆయా పాఠశాలల తనిఖీలపై ఆధారపడి ఉంది. పాఠశాల అభివృద్ధి పథకాలు, నిధుల ఖర్చు వంటి విషయాలపై ముందుగా అవగాహన ఉండాలి. అదే సమయంలో సిబ్బంది నియామకం, వారి పనితీరు, విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన, తరగతి గదుల నిర్వహణ, హాజరుశాతం పెంపు, నాణ్యమైన మధ్యాహ్నభోజనం తదితర విషయాలపై సమగ్ర సమాచారం ఉండాలి. ఎప్పటికప్పుడు తనిఖీల ద్వారా పర్యవేక్షిస్తూ ఉండాలి. ప్రతి నెలలో మూడో శనివారం విధిగా సమావేశం నిర్వహించాలి. పాఠశాలల అభివృద్ధికి సంబంధించిన చర్చ జరపాలి. కావల్సిన నిధుల కోసం నివేదికలు సిద్ధం చేయాలి.

శిక్షణను మరిచారు

ఎస్ఎంసీలను నియమించిన ప్రభుత్వం అందులోని సభ్యులకు సమగ్ర శిక్షణ ఇవ్వడం విస్మరించింది. ఎస్ఎంసీల బాధ్యతలపై నేటికీ సభ్యులకు పూర్తిస్థాయిలో అవగాహన లేదు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో జరిపామని అధికారులు రికార్డులు చూపించి సరిపెడుతున్నారు. ప్రాథమికంగా సభ్యులకు వారి బాధ్యతపై అవగాహన లేదు.

జిల్లాల్లోని పరిస్థితి

కృష్ణా, గుంటూరు జిల్లాలలోని అన్ని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో యాజమాన్య కమిటీలు ఏర్పాటయ్యాయి. ప్రతి తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లితండ్రులు, సంరక్షకులను సభ్యులుగా ఎన్నుకుంటారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో యాజమాన్య కమిటీలు ఏర్పాటయ్యాయి. గ్రామ పంచాయితీ సర్పంచి, ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్, మేయర్ తమ విచక్షణ మేరకు పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాల్లో పాల్గొనాలి. జిల్లావ్యాప్తంగా ఎక్కడా అలాంటి సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు.

బహుళ ప్రయోజనాలు

ఎస్ఎంసీల పనితీరు మెరుగుపడితే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందనే అవగాహన ప్రజలు, తల్లిదండ్రుల్లో పెరుగుతుంది. ప్రధానోపాధ్యాయుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపడుతుంది. ఇటీవల ప్రభుత్వం అందజేస్తున్న కోడిగుడ్లలో కోట్ల రూపాయల అవకతవకలు జరుగుతున్నాయి. ఉపాధ్యాయులు కాంట్రాక్టర్లకు భయపడి ప్రశ్నించే సాహసం చేయడంలేదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్య కమిటీలు చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది.

ఐదో రోజుకు వీఆర్ఏల దీక్షలు



ధర్నాచౌక్‌లో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న గ్రామ సేవకులు

గాంధీనగర్(విజయవాడ) : వేతనాల పెంపు కోరుతూ గ్రామ రెవెన్యూ సేవకులు (వీఆర్ఏ) చేపట్టిన రిలేనిరాహార దీక్షలు సోమవారం ఐదో రోజుకు చేరాయి. ఐదో రోజు దీక్షా శిబిరాన్ని గ్రామసేవకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సేవకుల వేతనాలు రూ.18 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.6400 వేతనం సరిపోవడం లేదన్నారు. పక్కనే ఉన్న తెలంగాణ ప్రభుత్వం గ్రామ సేవకుల వేతనం రూ.10,200కు పెంచిందన్నారు. 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. నామినీలను వీఆర్ఏలుగా నియమించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్యధోరణి వీడాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేంతవరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. రిలే నిరాహార దీక్షలో సంఘం ఉపాధ్యక్షుడు వివేకానంద, కార్యదర్శి బాలకాశి, నాయకులు రాధాకృష్ణయ్య, హజరత్తయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన సేవలందించాలి



మాట్లాడుతున్న కల్నల్ రాములు

- కల్నల్ రాములు
- ముగిసిన గురుకుల పాఠశాలల ఆరోగ్య సిబ్బంది శిక్షణ

చిన్న ఆవుటపల్లి(గన్నవరం రూరల్) : వైద్య నైపుణ్యంతో విద్యార్థులకు మెరుగైన సేవలందించాలని ఏపీ సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి కల్నల్ రాములు సూచించారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లోని గురుకుల పాఠశాలల్లో వైద్య సేవలందిస్తున్న హెల్త్ సూపర్ వైజర్లకు, స్టాఫ్ నర్సులకు ఐఎంఏ ఆధ్వర్యాన జరిగిన శిక్షణ కార్యక్రమం సోమవారం చిన్న ఆవుటపల్లిలోని డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో ముగిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాములు మాట్లాడుతూ గురుకుల విద్యార్థులకు ఎన్ఎస్ఎస్, ఐఎంఏ సంయుక్తంగా వైద్య సేవలు అందించాలని కోరారు. శిక్షణలో నైపుణ్యం పొందిన హెల్త్ సూపర్‌వైజర్లు, స్టాఫ్ నర్సులు సీనియర్ విద్యార్థులకు సైతం శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొల్లి శ్రీ కరుణామూర్తి మాట్లాడుతూ ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అనుమతితో గురుకుల పాఠశాలల్లో మరింతగా వైద్య సేవలు అందించేందుకు, సూపర్‌వైజర్లకు, నర్సులకు శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీఎస్ఎన్ మూర్తి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చందర్, ఏవో తాతినేని వెంకట సుబ్బారావు, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంఎం ముఖర్జీ



గుడివాడ : ఆంద్రప్రదేశ్ సైకాలజిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా స్థానిక ఏఎన్నార్ డీఈడీ కళాశాల అధ్యాపకుడు మన్నే మహంతి ముఖర్జీ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షునిగా ఉపాధ్యాయుడు బి.శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏఎన్ఆర్ కళాశాల అధ్యాపకుడు సిరిపురపు రాజేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయవాడ త్రివేణి మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం సాయంత్రం ఫెడరేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని తెలిపారు. నూతన కమిటీలో ఎన్నికైన ఏఎన్నార్ కాలేజీ ఉపాధ్యాయులు ముఖర్జీ, రాజేష్‌లను ఏఎన్నార్ కళాశాల పాలకవర్గ కోశాధికారి కేఎస్అప్పారావు ప్రిన్సిపల్ ఎస్.శంకర్, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాజశేఖర్ అభినందించారు.

ఈనెల 30, 31 తేదీల్లో శాప్ అకాడమీల్లో ప్రవేశానికి ఎంపికలు

విజయవాడ స్పోర్ట్స్: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా గుడివాడ, గుంటూరు జిల్లా నరసరావుపేటలో ఏర్పాటుచేసే స్పోర్ట్స్ అకాడమీల్లో ప్రవేశానికి ఈనెల 30, 31 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో రాష్ట్ర స్థాయి ఎంపికలు జరుగుతాయని సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్వీ రమణ ఓ ప్రకటనలో తెలిపారు. గుడివాడలో బాలికల కోసం ఫెన్సింగ్, తైక్వాండో క్రీడాంశాల్లో, నరసరావుపేటలో బాలురకు వెయిట్‌లిఫ్టింగ్, తైక్వాండో క్రీడాంశాల్లో అకాడమీలను శాప్ ఏర్పాటుచేసింది. పైన తెలిపిన అకాడమీల్లో ప్రవేశానికి జిల్లా స్థాయిలో నిర్వహించిన సెలెక్షన్ ట్రయల్స్‌లో ఎంపికైన బాలబాలికలు అర్హులు. జిల్లా స్థాయి ఎంపికల్లో పాల్గొనని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యత గల 18 సంవత్సరాల లోపు బాలబాలికలు కూడా రాష్ట్ర స్థాయి ఎంపికకు నేరుగా హాజరుకావచ్చు. ఎంపికకు హాజరుకాగోరే బాలబాలికలు తమ వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డులతో హాజరుకావాలి. దూర ప్రాంతాల నుంచి ఎంపికకు హాజరయ్యే బాలబాలికలకు వసతి కల్పిస్తామని డైరెక్టర్ ఎస్వీ రమణ పేర్కొన్నారు.

కోచ్ పోస్టులకు రూ.50వేల డిపాజిట్ లేకుండా చూడండి

శాప్ అధికారులకు అభ్యర్థుల వినతి

విజయవాడ స్పోర్ట్స్: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఇటీవల ఔట్‌సోర్సింగ్ ద్వారా తెలంగాణ రాష్ట్రం కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఎంపిక చేసిన క్రీడా శిక్షకుల (కోచ్‌లు) పోస్టులకు రూ.50 వేల డిపాజిట్ కట్టాలనే నిబంధన నుంచి మినహాయించి అర్హులైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇప్పించాలని అర్హులైన అభ్యర్థులు అధికారులను వేడుకుంటున్నారు. ఈ మేరకు అభ్యర్థులు సోమవారం శాప్ అధికారులకు, విజిలెన్స్ డీఎస్పీకి వినతి పత్రాన్ని అందజేశారు. కోచ్‌పోస్టుల నియామకానికి ఎవరికీ, ఏ విధమైన డబ్బులు చెల్లించనవసరం లేదని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పత్రికా, మీడియా విలేకరుల సాక్షిగా స్పష్టం చేసినా సదరు ఔట్ సోర్సింగ్ సంస్థ రూ.50 వేలు చెల్లించి నియామక పత్రాలు తీసుకెళ్లండంటూ ఫోన్లు చేసి వత్తిడి చేస్తున్నారంటూ వినతి పత్రంలో అభ్యర్థులు వాపోయారు. కొంతమంది నిరుద్యోగ అభ్యర్థులు అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొచ్చి సదరు సంస్థకు రూ.50వేలు చెల్లించి నియామక పత్రాలు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పోస్టులకు నోటిఫికేషన్ లేక అల్లాడిపోతున్న నిరుద్యోగులకు రూ.50 వేలు చెల్లించి నియామక పత్రం తీసుకెళ్లమనడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఐసీడీఎస్‌లో ఆరుగురికి రివర్షన్

ఒంగోలు టౌన్ : ఐసీడీఎస్‌లో నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు పొందిన ఆరుగురిని రివర్షన్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కండిషన్ ప్రమోషన్స్ కింద పదోన్నతులు పొందిన ఆ ఆరుగురు నిర్ణీత వ్యవధిలోగా పరీక్షల్లో ఉత్తీర్ణులు కాకుండా పదోన్నతులు పొందిన విషయాన్ని సవాల్ చేస్తూ సమాచార హక్కు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.గంగాధర్ ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల ప్రాజెక్టు పరిధిలో పదోన్నతులు పొందిన ఆ ఆరుగురికి షోకాజు నోటీసులు జారీ చేశారు. వారి నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో ఆ ఆరుగురికి రివర్షన్ ఇచ్చి ఇప్పటివరకు వారు పొందిన వేతనాలు, అన్ని రకాల బెనిఫిట్స్ రికవరీ చేయాలని ఆదేశాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరు, నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు, గుంటూరు జిల్లాకు చెందిన ఇద్దరి నుంచి రికవరీ చేయాలంటూ మహిళా శిశు సంక్షేమశాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ టీవీ శ్రీనివాస్ మూడు జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రకాశం జిల్లాలో సయ్యద్ అబ్దుల్ హఫీజ్, ఎస్.అన్నమ్మ, గుంటూరు ప్రాజెక్టులో బి.రవికుమార్, సీహెచ్ అరుణ్‌రాణి, నెల్లూరు జిల్లాలో ఏవీ సుబ్బయ్య, ఎన్.గిరిధర్‌ల నుంచి వేతనాలు, ఇతర బెనిఫిట్స్ రికవరీ చేయడంతో పాటు వారిని తిరిగి పాత పోస్టింగ్‌లైన అటెండర్లుగా రివర్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఐసీడీఎస్‌లో మూడు జిల్లాల్లో ఒకేసారి ఆరుగురికి రివర్షన్ ఇవ్వడం సంచలనమైంది.

దూడల పెంపకంలో జాగ్రత్తలు ఇలా..



డాక్టర్ శ్రీనివాసరావు

గుడ్లవల్లేరు (గుడివాడ) : దూడల పెంపకంతో అనతి కాలంలోనే పాడిరైతు నాలుగింతల అధిక ఆదాయం సంపాదించుకోవచ్చని, నాణ్యమైన దాణా అందిస్తూ క్రమం తప్పకుండా రోగ నిరోధక టీకాలు వేయిస్తే మేలు జాతి దూడలను అభివృద్ధి చేసుకోవచ్చని గుడ్లవల్లేరు డివిజన్ వెటర్నరీ ఏడీ డాక్టర్ తాళ్లూరి శ్రీనివాసరావు సూచిస్తున్నారు. దూడకు వచ్చే వ్యాధులు, వాటి నివారణ చర్యలు ఆయన మాటల్లోనే...

ఆవులు, గేదెల పెంపకంతో పాటు లేగ దూడల పెంపకం పాడి రైతులకు లాభదాయకం. దూడలకు సోకే వ్యాధులు, నివారణా చర్యలపై అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి. ఏ మాత్రం అశ్రద్ధ చేసినా నష్టం తప్పదు.



రక్షణ లేకపోతే నెమోనియా

- దూడలకు రాత్రి సమయంలో సరైన రక్షణ లేక తగిలే గాలుల వల్ల నెమోనియా వస్తుంది.
- అలాంటి గాలులు తగలకుండా వాటికి గృహ వసతి కల్పించాలి.
- ఈ వ్యాధి వచ్చిన దూడల్లో జ్వరం వస్తుంది.
- శ్వాస పీల్చడం కష్టతరమవుతుంది.
- వ్యాధి ముదిరితే చనిపోయే అవకాశం ఉంది.
- వ్యాధి వచ్చిందని తెలిస్తే వెంటనే పశు వైద్యుడ్ని సంప్రదించి చికిత్స చేయించాలి.

అజీర్తితో తెల్ల విరేచనాలు...

- మోతాదుకు మించి పాలు తాగించడం వల్ల అజీర్తి చేసిన దూడలు తెల్లగా పారతాయి.
- సూక్ష్మజీవులు, నట్టల వల్ల కూడా దూడలకు విరేచనాలు అవుతాయి. ఈ సమయంలో పాల మోతాదు తగ్గించాలి.
- గ్లూకోజ్, ఉప్పు, నీరు కలిపిన మిశ్రమాన్ని తాగించి ఆ తర్వాత పశు వైద్యుడిని సంప్రదించాలి.

పరిశుభ్రత లోపిస్తే బొడ్డు వ్యాధి

- దూడ పుట్టినప్పుడు దాని బొడ్డును శుభ్రమైన బ్లేడు లేదా కత్తెరతో రెండు అంగుళాల పొడవు ఉంచి కత్తిరించి టింక్చర్ ఆయోడిన్ అద్దాలి.
- అలా చేయకపోతే సూక్ష్మజీవులు ప్రవేశించి బొడ్డువాపు కలిగే ప్రమాదం ఉంది.
- బొడ్డువాపు వ్యాధి వచ్చినపుడు అలక్ష్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలి.

వైద్యంతో మల బద్ధకానికి చెక్

- దూడల్లో మల బద్ధకం సాధారణంగా కనిపిస్తుంది.
- దూడలకు జున్ను పాలు తగినవన్ని తాగిస్తే ఈ సమస్య ఉత్పన్నం కాదు.
- దూడ తాగే పాలలో కోడిగుడ్డు సొన, ఇంగువ, బెల్లం కలిపి రెండు రోజుల పాటు తాగిస్తే మల బద్ధకం తగ్గుముఖం పడుతుంది. లేదా ఎనిమా ఇప్పించాలి.

నట్టలతో ఎదుగుదలకు అవరోధం

- నట్టల వ్యాధి సోకితే దూడను ఎదగనివ్వదు.
- దూడల్లో ఈ వ్యాధి బుడద సాధారణమే.
- దూడల్లో ఈ వ్యాధి ఉంటే తరచూ విరేచనాలు అవుతాయి.
- వెంట్రుకలు బిరుసుగా ఉంటాయి.
- కడుపు కిందకు జారి ఉంటుంది.
- దవడల మధ్య నీరు చేరుతుంది.
- దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు తాగించాలి.
- 8 నుంచి 10 రోజుల వయసులో మొదటి, ఆ తర్వాత నెలకో సారి చొప్పున నాలుగు నెలల వరకూ క్రమం తప్పకుండా మందులు తాగించాలి.

కాక్సిడియోసిస్‌తో రక్త విరేచనాలు

- ఈ వ్యాధి సోకడం వలన దూడలు రక్త విరేచనాలతో బాధ పడతాయి.
- 15రోజులకు ఒకసారి పశువుల కొట్టంలో సున్నం చల్లితే కాక్సిడియాసిస్ వ్యాధి రాకుండా నివారించవచ్చు.

వ్యాధి నిరోధక టీకాల షెడ్యూల్ ఇదే...

- గొంతువాపు నిర్మూలనకు 5వ నెలలో, రెండో సారి ఏడాదికి ఒకసారి మే, జూన్ నెలల్లో టీకా వేయించాలి.
- జబ్బ వాపు నివారణకు 7వ నెలలో, రెండో సారి ఏడాదికి ఒకసారి మే, జూన్ నెలల్లో వేయించటం ఉత్తమం.
- రొమ్ము రోగానికి 6వ నెలలో, రెండో సారి ఏడాదికి ఒకసారి ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వేయించాలి.
- ఈసుడు రోగానికి 4–6 నెలల్లో, రెండో సారి ఏడాదికి ఒకసారి ఎప్పుడైనా వేయించటం ఉత్తమం.
- థైలేరియాసిస్‌కు 4నెలల తర్వాత, రెండో సారి ఏడాదికి ఒకసారి ఎప్పుడైనా వేయించవచ్చు.
- గాలికుంటు నివారణకు 2నెలల వయసులో, రెండో సారి ఏడాదికి ఒకసారి మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వేయించడం ఉత్తమం.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- గేదె దూడలకు మూడు నెలల దాటిన తర్వాత నెలకో సారి ఏడాది వరకూ దాని శరీరంపై వెంట్రుకలను కత్తిరించి పేలు, గోమార్లు రాకుండా కాపాడుకోవాలి.
- దూడలకు 6–8 వారాల వయసులో మొదటి సారి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి.
- దూడలకు 6నెలల వయసులో జబ్బ వాపు, గొంతు వాపు, బ్రూసెల్లోసిస్ వంటి అంటువ్యాధులు ప్రబలకుండా టీకాలు వేయించాలి.

20మందితో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలి

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్‌అప్పారావు



ఎమ్మెల్యే ప్రతాప్

నూజివీడు : ప్రజాబలం తమకే ఉందనే విశ్వాసం ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉంటే వెంటనే పార్టీ ఫిరాయించిన మిగిలిన 20 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు సవాల్‌చేశారు. నూజివీడులో ఆయన సోమవారం మాట్లాడుతూ దేశంలో ఎప్పుడూ ఎక్కడా జరగని విధంగా నంద్యాలలో అడ్డగోలుగా అధికార పార్టీ ఓటర్లకు డబ్బులు వెదజల్లి, ప్రలోభపెట్టి, బెదిరించి గెలిచిందని విమర్శించారు. తప్ప అది ఎంతమాత్రం ప్రజాబలం కాదన్నారు. పబ్లిక్‌గా డబ్బులు పంచుతున్నా ఆపే నాథుడే కనిపించడం లేదని, అంతగా అధికారులను, పోలీసులను అధికారపార్టీ నాయకులు బెదిరించారని పేర్కొన్నారు. నంద్యాల ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామని, అయితే డబ్బుతో ఎల్లకాలం ఓటర్లను కొనలేరనే విషయాన్ని టీడీపీ గమనించాలని సూచించారు. ఎన్ని వందల కోట్ల రూపాయలు పంచితే నంద్యాల తీర్పు వచ్చిందో అక్కడ ఓటేసిన ప్రతి ఓటరుకు, రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. కాకినాడలో కూడా నంద్యాల మాదిరిగానే డబ్బులు వెదజల్లి గెలవాలనుకుంటున్నారని, ఇప్పటికే రెండు మూడు రోజుల నుంచే డబ్బులను వెదజల్లుతున్నారని విమర్శించారు. నంద్యాలలో ఎన్నికల ప్రచారం పూర్తి కాగానే మంత్రులంతా కాకినాడకు వచ్చి ఓటర్లపై ఒత్తిడి తెస్తూ, ప్రలోభాలకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా రిటర్నింగ్ అధికారి, ఇతర అధికారులు, పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అయితే కాకినాడ ప్రజలు విలక్షణ తీర్పును ఇవ్వడం ఖాయమన్నారు. శిల్పామోహన్‌రెడ్డి గతం నుంచి సేవచేసిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి డబ్బు ప్రభావంతోనే ఓటమి చెందారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ విలువలకు పెద్ద పీట వేస్తున్న పార్టీ అని, నైతిక విలువలను పాతరేసే సంస్కృతి తమ పార్టీకి ఎంత మాత్రం లేదని స్పష్టంచేశారు. తమ పార్టీ అభ్యర్థులు గెలిచినా, ఓడిపోయినా విలువలను పాటించడం తమ నైజమని పేర్కొన్నారు.

ముస్లింలను కామన్ సివిల్ కోడ్ పరిధిలోకి తేవడం తగదు

ముస్లిం జేపీసీ కన్వీనర్ మునీర్ ఆహ్మద్



లబ్బీపేట (విజయవాడ తూర్పు) :

భిన్నత్వంలో ఏకత్వంతో సర్వమతాలకు నిలయంగా ఉన్న భారతదేశంలో ముస్లిం వివాహ సంప్రదాయాన్ని కామన్ సివిల్ కోడ్ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం సమర్థనీయం కాదని ముస్లిం జేపీసీ రాష్ట్ర కన్వీనర్ మునీర్ అహ్మద్ అన్నారు. లబ్బీపేటలోని తన కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల సుప్రీం కోర్టు ఒకేసారి మూడు తలాక్‌లు చెప్పడాన్ని ఆరు నెలల పాటు నిషేధిస్తూ ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని పేర్కొన్నారు. కోర్టు నిషేధం చింది ఒకే సారి మూడు తలాఖ్‌లు చెప్పడాన్నే కానీ ఇస్లాం విధానంలో మూడు నెలల్లో మూడు తలాక్‌లు చెప్పాడాన్ని తప్పుపట్ట లేదని అన్నారు. దానికి చట్టబద్ధత ఉందన్నారు. కోర్టు తీర్పును సాకుగా చూపి కేంద్ర ప్రభుత్వం ముస్లిం సంప్రదాయాలను గౌరవించకుండా కామన్ సివిల్‌కోడ్ పరిధిలోకి తీసుకురావాలని చేసే ప్రయత్నాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇదే విషయమై సెప్టెంబర్ ఒకటో తేదీన భోపాల్‌లో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సమావేశం కానుందని పేర్కొన్నారు. ఆ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు. భారత రాజ్యాంగంలో ఆయా మతాలకు ప్రాథమిక హక్కులు కల్పించారని, వాటిలో ప్రభుత్వం జోక్యం చేసుకోరాదనే విషయాన్ని బయటకు రానీయక పోవడం శోచనీయమని అన్నారు.

రేమల్లెలో రెజ్లింగ్ కోచింగ్ క్యాంపు ప్రారంభం

హనుమాన్‌జంక్షన్ రూరల్ (గన్నవరం) : బాపులపాడు మండలం రేమల్లెలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రెజ్లింగ్ కోచింగ్ క్యాంప్ సోమవారం ప్రారంభమైంది. స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో త్వరలో జిల్లాలో నిర్వహించే జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు క్రీడాకారులను సమాయత్తం చేసేందుకు జిల్లా కోచ్, రేమల్లె జెడ్పీ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు వై.మురళి ఆధ్వర్యంలో ఈ కోచింగ్ క్యాంపు నిర్వహిస్తున్నారు. తొలుత పాఠశాల ప్రాంగణంలో కోచింగ్ క్యాంపు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతీయ పోటీల నేపథ్యంలో రెజ్లింగ్ క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు ఇక్కడ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేశామని కోచ్ మురళి తెలిపారు. గతంలో పలు జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు కూడా ఈ క్యాంపులో శిక్షణ పొందుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రెజ్లింగ్ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. విద్యార్థులు, స్థానికులు ఈ పోటీలను ఆసక్తిగా తిలకించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు, కవిత పాల్గొన్నారు.



రెజ్లింగ్‌లో తలపడుతున్న క్రీడాకారులు

ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం

భవానీపురం (విజయవాడ పశ్చిమం) : ఏపీఎస్ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. భవానీపురం పున్నమి ఘాట్‌లో సోమవారం అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జోనల్ కమిటీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. నూతన జోనల్ కమిటీ అధ్యక్షుడిగా ఎస్.యోహాన్, కార్యదర్శిగా జి.ఎన్.భూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వి.శ్రీనివాసరావు, కోశాధికారిగా డి.ఎన్.వి.మల్లేశ్వరరావునాయక్, మరో 15 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.అబ్రహం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఇ.శాస్త్రి, అదనపు కార్యదర్శి ఎ.థామస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అబ్రహం మాట్లాడుతూ విజయవాడ జోన్‌లో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలను తెలుసుకోవాలన్నారు. విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో సమావేశం ఏర్పాటు చేసుకుని సమస్యల పరిష్కరించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఇ.శాస్త్రి మాట్లాడుతూ ఆర్టీసీలో ఈ సంఘానికి గుర్తింపు ఉందికాబట్టి ప్రతి సమస్యను సంఘం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో కృష్ణాజిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్.రావు, కార్యదర్శి జె.ఎస్.కుమార్, గుంటూరు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు.



నూతన కార్యవర్గ సభ్యులు

■ కూల్ స్లీప్



వాతావరణం మారిపోయింది. జనసంచారం తగ్గిపోయింది. నగర వాసులు, పర్యాటకులు, వినాయక నిమజ్జనాలతో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు సందడిగా ఉన్న ప్రకాశం బ్యారేజీ దిగువ ప్రాంతం సోమవారం బోసిపోయింది. చిరు వ్యాపారులకు బేరం తగ్గిపోయింది. ఇక చేసేదేముంది... ఖాళీ సమయంలో కునుకుతీయడమే మేలు అనుకున్నట్లుగా ఉంది ఈ చిరువ్యాపారి. ఇలా తన ఐస్‌క్రీం బండిపైనే నడుము వాల్చాడు. చల్లగా నిద్రలోకి జారుకున్నాడు.
- ఫొటో : కందుల చక్రపాణి

■ బుల్ ఫైట్



విజయవాడ చుట్టుగుంట జంక్షన్‌లో సోమవారం ఉదయం రెండు ఎద్దులు పోట్లాడుకుంటూ స్థానికులను భయపెట్టాయి. విశాలాంధ్ర రోడ్డు నుంచి పరిగెత్తుకుంటూ వచ్చిన రెండు ఎద్దులు చుట్టుగుంట జంక్షన్‌లోని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద కొమ్ములతో తీవ్రంగా పోట్లాడుకున్నాయి. ఒక దశలో వాహచనోదకులు భయంతో రోడ్డుకు ఒక వైపునకు చేరారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ వాటిని పక్కకు తోలేందుకు ప్రయత్నించగా.... శాతవాహన కాలేజీ రోడ్డు వైపునకు వెళ్లిపోయాయి. ఆ తర్వాత రెండు ఎద్దులు శాంతించాయి.
- మొగల్రాజపురం(విజయవాడ తూర్పు)

ఏపీ శుభారంభం


ఆంధ్రా, తమిళనాడు క్రీడాకారుల మధ్య హోరాహోరీ పోరు


పోటీలను ప్రారంభిస్తున్న మేయర్ శ్రీధర్. పక్కన కమిషనర్ నివాస్ తదితరులు


షాట్ కొడుతున్న కేరళ క్రీడాకారిణి

సౌత్‌జోన్ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ ప్రారంభం

విజయవాడ స్పోర్ట్స్ : స్థానిక దండ మూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో సోమవారం సౌత్‌జోన్ సెపక్ తక్రా చాంపియన్‌షిప్ ప్రారంభమైంది. తొలి రోజు జరిగిన టీమ్ ఈవెంట్లలో ఆంధ్రప్రదేశ్ పురుషుల, మహిళల జట్లు విజయం సాధించాయి. ఈ పోటీల్లో ఏడు రాష్ట్రాల నుంచి 180 క్రీడాకారులు పాల్గొంటున్నారు. తొలుత ఈ చాంపియన్‌షిప్‌ను నగర మేయర్ కోనేరు శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడల్లో విజయవాడ నగరానికి ఘనచరిత్ర ఉందన్నారు. సెపక్‌తక్రా ఆటను నగర పాలక సంస్థ పాఠశాలల్లో ప్రారంభించి ఉత్తమ క్రీడాకారులు తీర్చిదిద్దాలని అసోసియేషన్ ప్రతినిధులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ జె.నివాస్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఓఎస్‌డీ పి.రామకృష్ణ, ఏపీ యోగా కో–ఆర్డినేటర్ పి.రవీంద్రనాథ్, 17వ డివిజన్ కార్పొరేటర్ పీఎస్ సుజాత, మాజీ డీఎస్‌డీఓ బి.సుధాకర్, సెపక్‌తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఆర్ ప్రేమ్‌రాజ్, యోగేంద్రసింగ్, సౌత్‌జోన్ సెపక్‌తక్రా కన్వీనర్ డి.బాలమురగన్, ఏపీ సెపక్‌తక్రా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సీఎండీ రత్నాకర్, జి.శ్రీనివాసులు, జిల్లా చైర్మన్ బొండా శ్రీనివాసరావు, అధ్యక్షుడు పి.బాలమురళీకృష్ణ, కోశాధికారి డాక్టర్ ఓబులరెడ్డి, పోటీల నిర్వాహక కమిటీ కార్యదర్శి సీహెచ్ రమేష్ పాల్గొన్నారు.

తొలి రోజు ఫలితాలు : తొలి రోజు జరిగిన టీమ్ ఈవెంట్లలో ఆంధ్రా జట్లు శుభారంభం చేశాయి. టీమ్ ఈవెంట్ పురుషుల విభాగంలో కేరళ జట్టుపై 0–3 తేడాతో ఆంధ్రా జట్టు విజయం సాధించింది. మొదటి రెగూ ఈవెంట్‌లో ఆంధ్రా జట్టు 24–22, 21–15, రెండో రెగూలో 21–17, 21–15, మూడో రెగూలో 21–13, 21–16 తేడాతో కేరళపై గెలుపొందింది. గోవాపై 0–3 తేడాతో తమిళనాడు విజయం సాధించింది. మహిళల టీమ్ ఈవెంట్‌లో కేరళపై 0–3 తేడాతో ఆంధ్రప్రదేశ్, గోవాపై 0–3 తేడాతో తెలంగాణ, కేరళపై 0–3 తేడాతో గోవా జట్లు గెలుపొందాయి.


సర్వీస్ చేస్తున్న తెలంగాణ క్రీడాకారిణి


సెపక్‌తక్రా పోటీల ప్రారంభం సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ

ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి


ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి. పక్కన అడిషనల్ ఎస్పీ సాయికృష్ణ, డీఎస్పీలు

కోనేరుసెంటర్ (మచిలీపట్నం) : జిల్లాలోని ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేస్తామని ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి చెప్పారు. రోడ్డు ప్రమాదాలతో పాటు ఇతర నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా త్రిపాఠి మాట్లాడుతూ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు మచిలీపట్నంలో ప్రచార రథాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రచార రథం ద్వారా ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మైనర్‌లకు వాహనాలు ఇచ్చి పంపే తల్లితండ్రులు, మద్యం మత్తులో వాహనాలు నడిపే వ్యక్తులు, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన లేకుండా వాహనాలు నడిపే వారు ఎదుర్కొనే ప్రమాదాలను కళ్లకుకట్టినట్లు టీవీలో వీడియోలను ప్రదర్శించడం ద్వారా అవగాహన కల్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సాయికృష్ణ, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జయరాజు, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ రాజేంద్రబాబు, ఏఆర్ డీఎస్పీ పి.నారాయణరావు, బందరు ట్రాఫిక్ డీఎస్పీ ఎస్కే హుస్సేన్, ఎస్ఐలు వెంకటేశ్వరరావు, మస్తాన్‌ఖాన్ పాల్గొన్నారు.

29 నుంచి అండర్-19 స్కూల్ గేమ్స్ జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 29 నుంచి అండర్–19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా బాక్సింగ్, తైక్వాండో, హాకీ, ఫుట్‌బాల్, రైఫిల్ షూటింగ్ జట్ల ఎంపికకు సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తామని ఫెడరేషన్ కార్యదర్శి డాక్టర్ సీహెచ్.శేషు తెలిపారు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఈ నెల 29న బాక్సింగ్, తైక్వాండో, 30న హాకీ, 31న ఫుట్‌బాల్, సాంబమూర్తి రోడ్డులో గోకరాజు గంగరాజు షూటింగ్ రేంజ్‌లో రైఫిల్ షూటింగ్ జట్ల ఎంపికకు సెలెక్షన్ ట్రయల్స్ జరుగుతాయని వివరించారు. ఎంపికకు హాజరయ్యే బాలబాలికలు ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో చదువుతూ 01–01–1999 తర్వాత పుట్టినవారై ఉండాలి. ఆసక్తిగల క్రీడాకారులు 10వ తరగతి ఒరిజినల్ మార్కుల లిస్టు, ఆధార్‌కార్డు జిరాక్స్, స్టడీ సర్టిఫికెట్‌తో హాజరుకావాలని కోరారు.


మనోహర్, గుడివాడ


శంకర్, గన్నవరం


వి.సురేష్‌బాబు, సూర్యారావుపేట, విజయవాడ


షణ్ముఖ, భైరవపట్నం


టి.మల్లేష్, జగ్గయ్యపేట



కె.ఆంజనేయ, బంటుమిల్లి


పవన్‌కుమార్, కూచిపూడి


జి.లక్ష్మణ్, బావాజీపేట, విజయవాడ


పర్యావరణ పరిరక్షణ కోసం 'సాక్షి' చేపట్టిన 'సెల్ఫీ విత్ గణేశా'కు పాఠకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. కాలుష్యానికి చెక్ పెట్టేందుకు మేముసైతం అంటూ ప్రతి ఒక్కరూ స్పందిస్తున్నారు. మట్టి వినాయక ప్రతిమలకే పూజలు చేస్తూ వాటితో సెల్ఫీదిగి పంపుతున్నారు. 'సాక్షి' ప్రయత్నాన్ని మెచ్చుకుంటున్నారు. ఇందులో భాగంగా వచ్చిన ఫొటోల్లో కొన్ని.

– సాక్షి, విజయవాడ


చందు, భవానీపురం, విజయవాడ


ఎస్.కళ్యాణ్, వన్‌టౌన్, విజయవాడ



కె.స్రవంతి, తాడేపల్లి


స్వప్న, కృష్ణలంక, విజయవాడ




ఎ.విఠల్, న్యూ అయోధ్యనగర్


కె.సుమంత్, విద్యాధరపురం


ప్రతాప లక్ష్మీప్రసన్న, ఎస్ఎన్‌పురం


లింగారెడ్డి, గొల్లపూడి

selfie with ganesha

ఏకోదంతాయ ధీమహే


జి.లిఖిత్‌సాయి, విజయవాడ


సాయి మణికంఠ, కలిదిండి


వై.అప్పారావు, గవర్నర్‌పేట


ఐ.నిఖిత్, జగ్గయ్యపేట



శ్రీవేణి, పెంయమలూరం


బి.జగదీష్, ఎస్ఎన్‌పురం, విజయవాడ


ఎం.దుర్గాప్రసాద్, కంకిపాడు



వి.పవన్‌కుమార్, ఉయ్యూరు


బి.మహేశ్, గుడివాడ


డి.అగ్నితేజ, విజయవాడ


సంతోష్‌కుమార్, గుంటుపల్లి


పి.చిన్నా, చుట్టుగుంట, విజయవాడ


వీరలక్ష్మి, ఎస్ఎన్ పురం, విజయవాడ

సెల్ఫీ విత్ గణేశా

మట్టి గణపతికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్టించి ఈ-సిటీ (గవర్నర్‌పేట, విజయవాడ) అందించే బహుమతిని గెలుచుకోండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి 9705004927కు వాట్సప్ ద్వారా పంపండి. ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. మీ చిరునామా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియజేయండి. వినాయక ఉత్సవాల అనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి రూ.2వేల గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున విలువచేసే ఐదు కన్సొలేషన్ బహుమతులు అందుకోండి.


జి.సుభాష్‌చంద్రబోస్, గన్నవరం


కె.శివసాయిరామ్, మచిలీపట్నం